Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 166 | హైదరాబాద్ | శనివారం 09 మే 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## రేవంత్‌రెడ్డి

# నెక్ట్స్ టార్గెట్ ఫిక్స్

**మళ్లీ సీఎం తానే అంటూనే.. జాతీయ రాజకీయాల్లో కీలకం కావాలని ప్లాన్**



- ఇప్పటికే కాంగ్రెస్ స్టార్ క్యాంపెయిన్లలో అగ్రస్థానం
- జాతీయ రాజకీయాల్లో నాయకత్వ లేవి
- అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనుకుంటున్న సీఎం

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**


రాజకీయ దురంధరులకు సైతం అర్థం కాని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి పక్కా వ్యూహంతో ఓ మాటలో చెప్పాలంటే నెక్ట్స్ లెవల్ టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ ముందుకు సాగుతున్నారు. తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతా అంటూ బహిరంగంగా చెప్పి మరీ సీఎం పీఠంపై కూర్చున్న అనుముల రేవంత్‌రెడ్డి ఇప్పుడు తన తదుపరి టార్గెట్‌గా జాతీయ రాజకీయాలను ఎంచుకున్నట్లు ఆయన అత్యంత సన్నిహితులు చెబుతున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన మరోసారి తానే సీఎంను అంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. అయితే, ఆయన ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో రాణించాలని స్కెచ్ వేస్తున్నట్లు.. ప్రస్తుత జాతీయ రాజకీయాలు అందుకు అనుకూలంగా ఉన్నట్లు భావిస్తున్నారు.

**కలిసివస్తున్న కాలం..:** సీఎం రేవంత్‌రెడ్డికి కాలం కలిసి వస్తుంది. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న.. వ్యూహాల్లో దిట్టగా భావించే కేసీఆర్‌ను ఇంటికి పంపించి.. కాంగ్రెస్‌లో ఎందరో సీనియర్లను పక్కన పెట్టి సీఎం పీఠం అధిరోహించారు రేవంత్‌రెడ్డి. తొలినాళ్లలో సొంత పార్టీలో కొంత ప్రతికూల పవనాలు వీచినట్లు కనిపించినా.. ఇప్పుడు ఆయనకు అనుకూల పవనాలు వీస్తున్నాయని అంటున్నారు. మాట తీరు..స్పాంటేనియస్ అటాకింగ్‌తో డైనమిక్ లీడర్‌గా పేరు తెచ్చుకున్న రేవంత్.. కాంగ్రెస్ నేషనల్ స్టార్ క్యాంపెయినర్స్ లిస్ట్‌లో మొదటి వరుసలో చేరిపోయారు. ఎన్నిక ఏదైనా.. కాంగ్రెస్ పార్టీకి దాని అలయన్స్ పార్టీలకు మద్దతుగా క్యాంపెయిన్ చేస్తూ వస్తున్నారు రేవంత్. లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ప్రచారం చేశారు. లేటెస్ట్‌గా కేరళలో రేవంత్ చేసిన క్యాంపెయిన్.. కమ్యూనిస్ట్ పార్టీలు.. ప్రధాని మోదీ టార్గెట్‌గా ఆయన చేసిన విమర్శలు పెద్ద చర్చకు దారితీశాయి.

**నాయకత్వ లేమీ..:** ప్రస్తుత జాతీయ రాజకీయాల్లో మోదీ, షా హవా నడుస్తోంది. కాంగ్రెస్‌లో జాతీయ స్థాయిలో నాయకత్వ లోటు స్పష్టంగా

- మిగతా 2వ పేజీలో

> గతంలో జాతీయ రాజకీయాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి కొందరు నేతలు చక్రం తిప్పారు. కాంగ్రెస్ పార్టీలో దేశ ప్రధానిగా పీవీ నర్సింహారావుకు ఛాన్స్ దక్కింది. ఆ తర్వాత జాతీయ రాజకీయాలను శాసించిన వారిలో ఎన్టీఆర్, చంద్రబాబు ఉన్నారు. ప్రస్తుతం ఎన్డీయే సర్కార్‌ను నిలబెట్టడంలో చంద్రబాబు కీ రోల్ ప్లే చేస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి సీఎం రేవంత్ రెడ్డి అడుగు పెట్టాలని చూస్తున్నారట.



## అజేయ స్ఫూర్తి సోమనాథ్

- వెయ్యి రోజులపాటు పూజలు
- ప్రజలు విరాళాలు ఇవ్వడం హర్షణీయం
- ప్రత్యేక కథనంలో మోదీ

న్యూఢిల్లీ: భారతదేశంలో ప్రతి ప్రాంతమూ పవిత్రమైనదని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. భౌగోళిక హద్దులకు అతీతంగా ఐక్యతా భావంతో అవన్నీ పరస్పరం అనుసంధానమై ఉన్నాయని వెల్లడించారు. తరచుగా విభజనలతో నిండి ఉండే ఈ ప్రపంచంలో ఈ ఐక్యతా స్ఫూర్తి మును పెన్నడూ లేనంతగా ప్రాసంగికత

- మిగతా 2వ పేజీలో



## రేవంత్‌రెడ్డి పాలన అట్టర్ ఫ్లాప్!

### సీఎంగా, హోంమంత్రిగా ఉన్నా రాష్ట్రంలో దిగజారిన శాంతిభద్రతలు

ఐపీఎస్ అధికారిని భార్య హత్య, సీపీ సుమతి ఆపరేషన్‌తో బట్టబయలైన భద్రత

మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, మే 8 (ప్రజాతీర్పు): రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని, సీఎంగా మాత్రమే కాకుండా హోంమంత్రిగా కూడా రేవంత్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ డిప్యూ టీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు శుక్రవారం ప్రకటనలో విమర్శించారు. 2024 ఎన్సీఆర్బీ గణాంకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో తెలంగాణలో శాంతిభద్రతల పరిస్థి తి పూర్తిగా క్షీణించిందన్న

- మిగతా 2వ పేజీలో



## మోదీ పర్యటనతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పు

- తెలంగాణలోనూ 'డబుల్ ఇంజిన్'కు నాంది
- ప్రధాని బహిరంగ సభకు పకడ్బందీగా ఏర్పాట్లు
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

2లో

# బంగారు తునకలా మార్చుకుందాం

**కలిసికట్టుగా కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం**

ఏడాదిన్నరలోపు ఇక్కడ కృష్ణా జలాలు పారిద్దాం

ఎడ్యుకేషన్ హబ్‌గా రూపుదిద్దుదాం

కొడంగల్ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



**వికారాబాద్, మే 08 (ప్రజాతీర్పు):** దశాబ్దాల తరబడి అన్యాయానికి గురైన కొడంగల్‌ను బంగారు తునకగా మార్చుకుందా మని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ కాదు అనేలా నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని, దేశంలోని గొప్ప గొప్ప పరిశ్రమలు కొడంగల్ బాట పట్టాయని తెలిపారు. కొడంగల్‌లో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డితో కలిసి రూ. 110 కోట్లతో కొడంగల్ వెంకటేశ్వర స్వామి, రూ. 2 కోట్లతో కోస్గి వేణుగోపాలస్వామి, రూ. 2.5 కోట్లతో దౌల్తాబాద్ వెంకటేశ్వర స్వామి ఆలయాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రజలనుద్దేశించి సీఎం ప్రసంగించారు. పూర్తి వివరాలు ఆయన మాటల్లోనే...

'నారాయణపేట--కొడంగల్ ఎత్తిపోతల పథకాన్నిఏడాదిన్నరలోపు పూర్తి చేసి కృష్ణా జలాలు అందిస్తాం. దీనికి సంబంధించిన భూసేకరణ బాధ్యతలను మంత్రి శ్రీహరికి అప్పగిస్తే నెల రోజుల్లో పూర్తి చేశారు. ఎత్తిపోతల

- మిగతా 2వ పేజీలో



## తమిళనాట అదే అనిశ్చితి

- మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి తప్పుకొన్న ఐయూఎంఎల్
- వామపక్షాలు తోడొచ్చినా దాటని మ్యాజిక్ ఫిగర్
- మద్దతుపై నేడు ప్రకటిస్తామన్న వీసీకే
- ప్రమాణ స్వీకారానికి ఆలస్యం!
- మూడోసారి గవర్నర్‌ను కలిసిన టీవీకే అధినేత

2లో



2030 నాటికి

## ఏరోస్పేస్, డిఫెన్స్ రాజధానిగా తెలంగాణ

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 08 (ప్రజాతీర్పు):**

రక్షణ రంగానికి హైదరాబాద్ గుండెకాయ వంటిదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం 2030 నాటికి భారతదేశపు ఏరోస్పేస్, డిఫెన్స్ రాజధానిగా ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ), తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శుక్రవారం

- మిగతా 2వ పేజీలో



# ఆకాశవంతెనలు..

## ఎత్తైన భవనాల మధ్య కనెక్టివిటీ

- విశ్వనగరానికి మరిన్ని హంగులు
- సరికొత్తగా తీర్చిదిద్దుతున్న ఆర్కిటెక్‌లు
- స్కైవాక్‌లపైనే స్విమింగ్‌పూల్, ఒపెన్ ఎయిర్‌లాంజ్‌లు

విశ్వనగరంగా పేరున్న హైదరాబాద్ రూపురేఖలు మరింతగా మారనున్నాయి. ఇప్పటికే మూడు కార్పొరేషన్లుగా విస్తరించిన మహా నగరంలో ఆకాశాన్ని అంటేలా భవనాల నిర్మాణం జరుగుతోంది. సరికొత్తగా రూపుదిద్దుకుంటున్న నగరాన్ని చూసి.. ఇది మన హైదరాబాద్‌యేనా అన్న భావన కలగక మానదు.

2లో

# రేవంత్‌రెడ్డి పాలన అట్టర్ ఫ్లాప్!

(మొదటి పేజీ తరువాయి)

వాస్తవాన్ని బయటపెట్టాయని తెలిపారు. 2024లో తెలంగాణలో 27,230 సైబర్ నేరాలు నమోదయ్యాయన్నారు. 2024 లో తెలంగాణలో 25,500 మంది మిస్సింగ్ కేసులు నమోదవగా, వారిలో వేలాదిమం ది ఇప్పటికీ ఆచూకీ లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2024లో రా ష్ట్రం లో చిన్నారులపై 6,767 కేసులు నమోదయ్యాయని, కిడ్నాప్‌నకు గురైన చిన్నారు ల్లో అధిక శాతం బాలికలేనని చెప్పారు. మహిళలపై నేరాలు పెరిగాయని, 2022లో 22,066 కేసులు ఉండగా 2024లో అవి 24,495 కు పెరిగాయని పేర్కొన్నారు. 2024లో 423 మా నవ అక్రమ రవాణా కేసులు నమోదు కావ డం అత్యంత ఆందోళనకరమని తెలిపారు. ఐఏఎస్ క్వార్టర్స్‌లో ఐపీఎస్ అధికారి భార్య హత్య ఘటనలు రాష్ట్రంలో క్షీ ణించిన శాంతి భద్రలకు నిదర్శనమని మండిపడ్డారు. సీపీ సుమతి నిర్వహించిన ఆపరేషన్‌తో హైదరాబాద్‌లో మహిళల భద్రత ఎంత డొల్లగా మారిందో బయటపడిందని తెలిపారు.

### రైతులతో కాళ్లు మొక్కిస్తారా?

దేశానికి అన్నం పెట్టే రైతన్న చేతులతోనే అధికారుల కాళ్లు మొక్కిస్తున్న ఘనత రేవంత్ సర్కారుదేనని హరీశ్‌రావు విమర్శించారు. రైతుల పంటను ప్రభుత్వమే కొనకపోతే వారికి దిక్కెవరు అని శుక్రవారం ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.

### కేసీఆర్ పాలనలో విద్యారంగం అద్భుతమైన ప్రగతి

కేసీఆర్ పదేళ్ల పాలనలో విద్యా రంగం అద్భుతమైన ప్రగతి సాధించిందని, ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ తేల్చిచెప్పిందని మాజీ మంత్రి హరీష్‌రావు ఎక్స్‌లో పోస్టు చేశారు. నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన స్కూల్ ఎడ్యుకేషన్ సిస్టమ్ ఇన్ ఇండియా నివేదిక (2014--15 నుంచి 2024--25) బీఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి సాక్ష్యంగా నిలిచిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో జీరో డ్రాపౌట్స్ నమోదును నీతి ఆయోగ్ ప్రశంసించిందని, విద్యార్థుల నమోదులో ముఖ్యంగా బాలికల విద్యలో తెలంగాణ జాతీయ సగటును మించి రికార్డు సృష్టించిందని గుర్తు చేశారు.

# రేవంత్‌రెడ్డి నెక్ట్స్ టార్గెట్ ఫిక్స్

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తోంది. జాతీయ స్థాయిలో అంతో ఇంతో ప్రభావం చూపగలిగే మమతా బెనర్జీ, స్టాలిన్, పినరయి విజయన్, అశోక్ గెహ్లాట్, వసుందరా రాజే, మాయవతి, ములాయమ్ సింగ్ యాదవ్, లాలూప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్, శివరాజ్‌సింగ్ చౌహాన్..ఇలా చాలామంది హేమాహేమీలు ఇప్పుడు సీఎం పదవిలో లేరు. పైగా కాంగ్రెస్, దాని అనుబంధ పార్టీల్లో ఆ స్థాయి గుర్తింపు ఉన్న నేతలు కూడా కరువయ్యారు. ఇదే సరైన అవకాశమని లెక్కలు వేసుకుంటున్న రేవంత్..నేషనల్ పాలిటిక్స్‌లోకి ఎంటర్ అయ్యే స్కెచ్ వేస్తున్నారట. గతంలో జాతీయ రాజకీయాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి కొందరు నేతలు చక్రం తిప్పారు. కాంగ్రెస్ పార్టీలో దేశ ప్రధానిగా పీవీ నర్సింహారావుకు ఛాన్స్ దక్కింది. ఆ తర్వాత జాతీయ రాజకీయాలను శాసించిన వారిలో ఎన్టీఆర్, చంద్రబాబు ఉన్నారు. ప్రస్తుతం ఎన్డీయే సర్కార్‌ను నిలబెట్టడంలో చంద్రబాబు కీ రోల్ ప్లే చేస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి సీఎం రేవంత్ రెడ్డి అడుగు పెట్టాలని చూస్తున్నారట. నేషనల్ పాలిటిక్స్‌లో ఉన్న లోటును ఆక్యుపై చేయాలని భావిస్తున్నారట. అయితే, అదంత సులభం కాదని అంటున్నారు. రానున్న రోజుల్లో ఎం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# బంగారు తునకలా మార్చుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

పథకానికి ఇక ఏ అడ్డంకులూ లేవు. ఎప్పుడంటే అప్పుడు నిధులు మంజూరు చేస్తాం. ఏడాదిన్నర లోపు పనులు పూర్తి చేసి లక్షన్నర ఎకరాలకు నీరందిస్తాం. రైల్వేలైన్ కోసం పరిగి ఎమ్మెల్యే ఎప్పటినుంచో ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు మనకు అవకాశం వచ్చింది. వికారాబాద్-- కృష్ణా రైల్వే మంజూరు పనులు ఇప్పటికే తొంభై శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులను త్వరలోనే పూర్తి చేసి పరిగి, కొడంగల్‌లో రైలు కూత వినిపిస్తాం. సుద్ద గనులు మన దగ్గర ఉంటే సిమెంటు కంపెనీలు కర్ణాటకలో ఉండేవి. మన ఖనిజ సంపదంతా అక్కడకు తరలివెళ్లేది. ఇప్పుడు పరిస్థితి మారింది. వచ్చే ఆరు నెలల్లో నియోజకవర్గంలో సిమెంటు పరిశ్రమ నిర్మాణం జరుగుతుంది. స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయి. మెడికల్, ఇంజనీరింగ్, ఏటీసీ సెంటర్, నర్సింగ్ కాలేజీ, పాలిటెక్నిక్, సైనిక్ స్కూల్ ఇలా అన్ని విద్యా సంస్థలు ఇప్పుడు కొడంగల్‌లో ఏర్పాటు అవుతున్నాయి. ఏడాదిన్నరలోపు ఎడ్యుకేషన్ హబ్ పనులు పూర్తవుతాయి. ఉపాధి అవకాశాలు లేక పేదలు పూణే, బాంబేలకు వలసలు వెళ్లేవారు.. నేడు మన దగ్గరే పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం.

కొడంగల్ వెంకటేశ్వరాలయం తెలంగాణతోపాటు కర్ణాటక, మహారాష్ట్రలకు కూడా పేదల తిరుపతిగా విరాజిల్లుతోంది. ఇప్పుడు పునరి?నర్మాణ పనులు చేపట్టి తిరుపతి స్థాయిలో అభివృద్ధి చేస్తాం. ఈ ప్రాంతానికి చెందిన ఆగమ శాస్త్ర పండితులు సుందర వరదాచార్యుల సలహా ప్రకారమే తిరుపతిలో అన్ని కార్యక్రమాలు జరిగేవి. ఇప్పుడు ఇక్కడ భూమి పూజ కూడా ఆయన పెట్టిన ముహూర్తానికే చేశాం. కానీ ప్రస్తుతం ఆయన మన మధ్యలేకపోవటం ఎంతో లోటు. ఈ ప్రాంత ప్రజలు ఆయనను ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకునేలా ఆలయంలోని ఓ వీడిదికి వరదాచార్యుల పేరు పెడతాం. గురునాథ్‌రెడ్డి కొడంగల్ నుంచి అనేకసార్లు ఎమ్మెల్యేగా గెలిచినా మంత్రి కాలేకపోయారు. కొడంగల్ అభివృద్ధికి ఆనాడు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. దశాబ్దాలుగా ఈ ప్రాంతం నుంచి గెలిచిన వారెవరూ మంత్రి కాలేకపోయారు. దీంతో అభివృద్ధిలో వెనుకబాటుకు గురయ్యాం. ప్రజల ఆశీర్వాదంతో ఇప్పుడు ముఖ్యమంత్రిగా నిలబడ్డా. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ కాదు అన్న తరహాలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం. పార్టీలకతీతంగా నాయకులు, సర్పంచ్‌లు కలిసొచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేస్తున్నాం. రాష్ట్రంలోనే కొడంగల్ ఎత్తయిన ప్రాంతం. నీరు వచ్చే అవకాశం లేకపోయింది. కందులు తప్ప వడ్లు పండించే పరిస్థితి లేదు. ఈ రోజు ప్రతి తండా, ప్రతీ పంచాయతీకి రోడ్డు నిర్మించుకున్నాం. ఇంకా ఎక్కడ ఏం అవసరం ఉన్నా చేసుకుందాం. కార్యకర్తలు, నాయకుల కష్టంతోనే నేను ఈ స్థాయికి వచ్చా.. కొడంగల్ కార్యకర్తల ఆశీర్వాదంతో ముఖ్యమంతి పదవి వచ్చింది.. దేశానికే ఆదర్శ నియోజకవర్గంగా కొడంగల్‌ను తీర్చిదిద్దుకుందాం.

### ఏది కావాలన్నా చేసుకుందాం..

2,300 ఎకరాల్లో ఇండ్రస్టియల్ పార్కు ఏర్పాటు చేసుకుంటున్నాం. ఎయిర్‌పోర్టు నుంచి కోస్గి వరకు 300 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మించుకుంటున్నాం. 2009లో మీరు నాటిన మొక్క నేడు చెట్టుగా మారింది. సీఎంగా మీముందు కూర్చుంది.. ఏది కావాలన్నా కొదవ లేకుండా చేసుకుందాం'అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎంఓ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యార్, కార్పొరేషన్ల చైర్మన్లు గురునాథ్‌రెడ్డి, కల్వ సుజాత, కలెక్టర్ దీపక్‌తివారి తదితరులు పాల్గొన్నారు.

# ఏరోస్పేస్, డిఫెన్స్ రాజధానిగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన 'ఎంఎస్ఎంఈ స్పార్క్ 3.0-ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. తెలంగాణ పారిశ్రామిక విధానంలో రక్షణ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నగరంలో ఇప్పటికే ఉన్న రక్షణ ప్రయోగశాలలు, పరిశోధన సంస్థలు, సుమారు 1500 సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు ఈ రంగానికి వెన్నెముకగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆధునిక యుద్ధతంత్రంలో డ్రోన్ వ్యవస్థలు, సాంకేతికత కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇందుకు హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా మారిందని జాతీయ భద్రత సలహాబోర్డు సభ్యులు, డీఆర్‌డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్‌రెడ్డి అన్నారు.

# తమిళనాట అదే అనిశ్చితి

## మద్దతు ఇచ్చినట్లే ఇచ్చి తప్పుకొన్న ఐయూఎంఎల్.. వామపక్షాలు తోడొచ్చినా దాటని మ్యాజిక్ ఫిగర్

### మద్దతుపై నేడు ప్రకటిస్తామన్న వీసీకే

### ప్రమాణ స్వీకారానికి ఆలస్యం!

### మూడోసారి గవర్నర్‌ను కలిసిన టీవీకే అధినేత

చెన్నై: తమిళనాడులో రాజకీయం పూటకో మలుపు తిరుగుతోంది. ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే నిర్విరామంగా యత్నిస్తున్నా, ఆటంకాలు ఎదురవుతూనే ఉన్నాయి. శుక్రవారం మరిన్ని నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సీపీఐ, సీపీఎంలు తాము గెల్చుకున్న 4 సీట్లకు సంబంధించి మద్దతు లేఖల్ని శుక్రవారం మధ్యాహ్నం టీవీకేకు అందజేశాయి. సాయంత్రానికి ఐయూఎంఎల్ సైతం తాము గెలిచిన రెండు స్థానాల మద్దతు ఇవ్వనున్నట్లు టీవీకేకు లేఖ పంపింది. వీసీకే మాత్రం శనివారం లేఖ ఇస్తామని చెప్పింది. వీసీకే కాకుండా మ్యాజిక్ ఫిగర్ 118 ఎమ్మెల్యేల మద్దతు ఉందంటూ టీవీకే అధినేత విజయ్ రాత్రి గవర్నర్‌ను కలిశారు. అంతలోనే.. 'మా మద్దతు టీవీకేకి లేదు' అంటూ ఐయూఎంఎల్ ప్రకటించింది. గవర్నర్‌ను కలిసే సమయానికి సంఖ్యాబలం 116కు పడిపోవడంతో టీవీకే సందిగ్ధంలో పడింది. అంతా సవ్యంగా సాగి, సీఎంగా విజయ్ శనివారం ప్రమాణ స్వీకారం చేస్తారని ఆశించిన టీవీకే శ్రేణులకు నిరాశే ఎదురైంది. సరిపడా సంఖ్యాబలం లేనందున గవర్నర్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. శనివారం వీసీకే మద్దతు లేఖ ఇచ్చాక మరోసారి విజయ్ గవర్నర్‌ను కలుస్తారని తెలుస్తోంది.

### అధికారంలో భాగస్వామ్యానికే డిమాండ్!

ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే చేరువవుతున్న కొద్దీ అధికారంలో భాగస్వామ్యం కావాలని, తమకు మంత్రి పదవులు ఇవ్వాలన్న డిమాండ్లు మద్దతిచ్చిన పార్టీల నుంచి ఎక్కువవుతున్నాయి. ఐదుగురు ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ 2 మంత్రి పదవుల్ని డిమాండ్ చేస్తోంది. ఇందుకు టీవీకే అంగీకరించినట్లు టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై ప్రకటించారు. వీసీకే ఉపముఖ్యమంత్రి, మంత్రి పదవి డిమాండ్ చేస్తోంది. దీనిపై టీవీకేలో చర్చ నడుస్తోంది. మద్దతుపై వీసీకే అధినేత తిరుమావళవన్ శుక్రవారం రాత్రి మరోసారి భేటీ అయ్యారు. ఇప్పటికే ఎంపీగా ఉన్న ఆయనకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని, విజయ్ గెలిచిన తిరుచ్చి ఈస్ట్ స్థానం ఖాళీ అవుతుండటంతో అక్కడి నుంచి తిరుమావళవన్‌ను పోటీకి దింపాలని ఆ పార్టీ కమిటీ కోరింది. టీవీకేకు మద్దతిచ్చినా తాము డీఎంకే కూటమిలోనే కొనసాగుతామని సీపీఎం, సీపీఐ ప్రకటించాయి.

అన్నాడీఎంకే ప్రభుత్వ ఏర్పాటుకు లేఖ శుక్రవారం రాత్రి ఏఎంఎంకే అధినేత టీటీవీ దినకరన్ గవర్నర్ ఆర్లేకర్‌ను కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకే బలాన్ని చూపని పక్షంలో.. అన్నాడీఎంకేకు అవకాశమివ్వాలని లేఖ అందించారు. తమ ఏకైక ఎమ్మెల్యే పేరుపై టీవీకేకు మద్దతు ఇస్తున్నట్లు నకిలీ లేఖ చక్కర్లు కొడుతోందని, అలాంటి లేఖ తాము ఇవ్వలేదని ప్రకటించారు. తమ పార్టీ ఎమ్మెల్యే ఆచూకీ కూడా తెలియడం లేదని గవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పళనిసామి సీఎంగా ప్రమాణస్వీకారం చేయడానికి ఆమోదించాలని కోరారు. దీనిపై గవర్నర్ స్పందన బయటికి రాలేదు. ప్రభుత్వ ఏర్పాటులో తాము కలగజేసుకోమని, ఎవరివెంటా ఉండమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు.

### ప్రమాణ స్వీకారం ఎప్పుడో?

వీసీకే 2 సీట్లతో కలిపి ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్ అందించిన లేఖను ఆమోదిస్తే శనివారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం ఉండేదని అంటున్నారు. గవర్నర్ నుంచి ఎలాంటి స్పందనా రాకపోవడంతో ఈ ఆశలపై నీళ్లు చల్లినట్లైంది. మరోవైపు ఈనెల 10న కేరళలో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ అక్కడికి వెళ్తారని అంటున్నారు. దీంతో తమిళనాడు సీఎం ప్రమాణ స్వీకారం ఎప్పుడన్నది సందిగ్ధంలో పడింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వస్తారని ప్రచారంలో ఉంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఆ పార్టీ శుక్రవారం రాత్రి హైదరాబాద్ మీదుగా బెంగళూరుకు తరలించింది. పరిపాలన పరంగా సమస్యలు రాకుండా వెంటనే ప్రభుత్వ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను డీఎంకే అధినేత స్టాలిన్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించి రాష్ట్ర సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం తగదని, ఇది అత్యంత ముఖ్యమైన కర్తవ్యమని గుర్తుచేశారు.

### నిరసనలు.. సంబరాలు

ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకేను ఆహ్వానించని గవర్నర్ తీరుకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం తమిళనాడు వ్యాప్తంగా నిరసన తెలిపాయి. చెన్నై అన్నాసాలైలో జరిగిన నిరసనలో ఏఐసీసీ తరఫున తమిళనాడు ఇన్‌ఛార్జి గిరీశ్ చోడంకర్, టీఎన్‌సీసీ అధ్యక్షుడు సెల్వపెరుంతగై తదితరులు పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదేశాలనుసారం గవర్నర్ నడుచుకుంటున్నారని ఆరోపించారు. లోక్‌భవన్ ముందు టీవీకే శ్రేణులు సైతం ఆందోళనకు దిగాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు వచ్చి టీవీకే శ్రేణుల్ని అదుపులోకి తీసుకున్నారు. పనైయూర్‌లోని టీవీకే ప్రధాన కార్యాలయం దగ్గర సైతం నిరసనలు కనిపించాయి. ఇంకోవైపు టీవీకే మ్యాజిక్ ఫిగర్‌కు సరిపడా ఇతర పార్టీల మద్దతు కూడగట్టిందంటూ సాయంత్రం వార్తలు రావడంతో టీవీకే శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకున్నాయి.

### గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరిన పళనిసామి

తమ పార్టీ నుంచి గెలిచిన సుమారు 40 మంది ఎమ్మెల్యేలను రెండు రోజుల కిందట పుదుచ్చేరిలోని ఓ రిసార్టుకు తరలించిన ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి.. గురువారం రాత్రి వారితో భేటీ అయ్యారు. 'మనమే సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నాం. టీవీకే, డీఎంకేతో ఎవరూ చర్చలకు వెళ్లొద్దు. త్వరల్లోనే శుభవార్త వింటారు. అప్పటిదాకా ఓర్పు వహించండి' అని కోరారు. కానీ, శుక్రవారం మధ్యాహ్నానికల్లా పరిణామాలు మారిపోవడంతో పుదుచ్చేరిలో శిబిరం ఖాళీచేసి, ఎమ్మెల్యేలందరూ చెన్నైకి చేరుకున్నారు. ఏమాత్రం అవకాశం దక్కినా పళనిసామి ఆధ్వర్యంలో తామే ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని అన్నాడీఎంకే నేతలు ప్రకటించారు. 'పళనిసామి కింగ్ మేకర్ కాదు, సొంతంగా ప్రభుత్వాన్ని తెచ్చే కింగ్' అని ఆ పార్టీ కార్యదర్శి ఎ.అన్బళగన్ వ్యాఖ్యానించారు. అందుకు బలాన్నిచ్చేలా పళనిసామి గవర్నర్ అపాయింట్‌మెంట్ కోరారు. దీనిపై లోక్‌భవన్ స్పందనేంటన్నది తెలియరాలేదు. ఇక, అన్నాడీఎంకే నేత సి.వి.షణ్ముగం గురువారం దిల్లీకి వెళ్లి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా లేఖ సమర్పించారు. టీవీకేకు తమ మద్దతు అనివార్యమైతే.. విజయ్ కాకుండా ఎడప్పాడి సీఎం కావాలని, తనకు ఉపముఖ్యమంత్రి లేదా కీలక పదవి కోసం ప్రయత్నించినట్లు సమాచారం.

### విజయ్ ప్రభుత్వం ఏర్పాటయ్యేలా చూడాలని సుప్రీంకోర్టులో వ్యాజ్యం

చెన్నై: తమిళనాడులో విజయ్ ప్రభుత్వం ఏర్పాటులో గవర్నర్ తీవ్ర జాప్యం చేస్తున్నారని, దీన్ని అరికట్టేలా గవర్నర్‌కు స్పష్టమైన ఆదేశాలివ్వాలంటూ సుప్రీంకోర్టులో శుక్రవారం ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. కె.ఎళిలరసి అనే న్యాయవాది ఈ పిటిషన్ వేశారు. ఇది విచారణకు వచ్చింది. శుక్రవారం విజయ్ గవర్నర్‌ను కలిసేందుకు వెళున్న సమయంలో ఈ విషయం తెలియడంతో టీవీకే వర్గాలు ఆలోచనలో పడ్డాయి. తాను టీవీకేలో కీలక వ్యక్తినని ఎళిలరసి చెప్పుకుంటుండటంతో దాన్ని పార్టీవర్గాలు ఖండించాయి. పార్టీ తరఫున అలాంటి పిటిషన్ వేయలేదని స్పష్టత ఇచ్చాయి.

# ఆకాశవంతెనలు..

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

అలాంటి పరిస్థితుల్లో మహానగర ఆకాశహర్మ్యాల రూపురేఖలు మరింతగా మారుతున్నాయి. ఒకప్పుడు కేవలం బహుళ అంతస్తుల భవనాలకే పరిమితమైన నగరం, ఇప్పుడు అత్యాధునిక ఆర్కిటెక్చర్ వింతలకు వేదికవుతోంది. ముఖ్యంగా గగనతలాన్ని తాకేలా నిర్మిస్తున్న టవర్ల మధ్య స్కై బ్రిడ్జ్ సంస్కృతి కొత్త ట్రెండ్‌గా మారింది. కేవలం విదేశీ నగరాల్లోనే కనిపించే ఈ అద్భుత దృశ్యాలు ఇప్పుడు మన ఐటీ కారిడార్‌లో సాక్షాత్కరిస్తూ, నగర వాసులను, ఐటీ నిపుణులను ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా రెండు వేర్వేరు టవర్లను భూమిపై కాకుండా, గాలిలో వందల అడుగుల ఎత్తున అనుసంధానించడమే ఈ స్కై బ్రిడ్జ్ ప్రత్యేకత. 19వ అంతస్తు లేదా అంతకంటే పైస్థాయిలో నిర్మితమవుతున్న ఈ వంతెనలు కేవలం రాకపోకలకు మాత్రమే కాకుండా, విలాసవంతమైన వసతులకు చిరునామాగా మారుతున్నాయి. ఈ స్కై బ్రిడ్జ్‌లపై స్విమ్మింగ్ పూల్స్, జిమ్నాసియంలు, ఓపెన్ ఎయిర్ లాంజ్‌లను ఏర్పాటు చేస్తూ డెవలపర్లు సరికొత్త జీవనశైలిని పరిచయం చేస్తున్నారు. భవనాల మధ్య గాలిలో నడుస్తున్న అనుభూతిని అందించడం వీటి ప్రధాన ఉద్దేశం. నగరంలో భూమి ధరలు ఆకాశాన్ని తాకడం, స్థలం కొరత ఏర్పడటంతో, డెవలపర్లు వర్టికల్ డెవలప్‌మెంట్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో టవర్ల మధ్య కనెక్టివిటీని పెంచడానికి, భవనాలకు ఒక ఐకానిక్ లుక్ ఇవ్వడానికి ఈ స్కై బ్రిడ్జ్ సాంకేతికతను వాడుతున్నారు. హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి కీలక ప్రాంతాల్లో వస్తున్న కొత్త ప్రాజెక్టులు ఈ తరహా ఆర్కిటెక్చర్ డిజైన్లతో అంతర్జాతీయ ప్రమాణాలను అందుకుంటున్నాయి. ఇది భవనాలకు ఒక ప్రత్యేకమైన గుర్తింపును ఇవ్వడమే కాకుండా, ఆయా ప్రాజెక్టుల విలువను కూడా అమాంతం పెంచుతోంది. ముఖ్యంగా ఐటీ రంగానికి చెందిన నిపుణులు ఇటువంటి అత్యాధునిక , వినూత్నమైన నివాస ప్రాంతాలలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. భద్రత , సౌకర్యాలతో పాటు, ఆకాశంలో తేలియాడే వంతెనలపై నుండి నగరం నలుమూలలా కనిపించే స్కైలైన్ వీక్షణలు కొనుగోలుదారులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో మరిన్ని స్కై స్క్రాపర్లు ఇటువంటి అద్భుతమైన ఆకాశ వంతెనలతో రూపుదిద్దుకోనున్నాయి, తద్వారా మన నగరం గ్లోబల్ రియల్ ఎస్టేట్ మ్యాప్‌లో ఒక సరికొత్త శిఖరాన్ని చేరుకోనుంది.

# అజేయ స్ఫూర్తి సోమనాథ్

(మొదటి పేజీ తరువాయి)

కలిగి ఉందని స్పష్టంచేశారు. గుజరాత్‌లోని ప్రసిద్ధ సోమనాథ్ ఆలయాన్ని పునరుద్ధరించి, భక్తుల దర్శనాల కోసం తెరిచి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా మోదీ ఈ మేరకు ఒక వ్యాసం విడుదల చేశారు. సోమనాథ్ ఆలయాన్ని రక్షించడానికి ప్రాణాలను అర్పించిన వారి పోరాటాలు, త్యాగాలు, దానిని పదేపదే పునర్నిర్మించిన వారి కృషిని ఎన్నటికీ మర్చిపోలేమని ఉద్ఘాటించారు. ప్రతి భారతీయుడి హృదయంలో ఐక్యతా భావన, ఉమ్మడి నాగరిక చైతన్యం సజీవంగా ఉన్నందున సోమనాథ్ ఆలయం మహోన్నత వైభవంతో సగర్వంగా నిలుస్తూనే ఉంటుందని తేల్చిచెప్పారు. ఆలయ వైభవాన్ని పునరుద్ధరించడానికి దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన లెక్కలేనంత మంది వ్యక్తులు కృషి చేశారని కొనియాడారు. దేశంలోని ప్రతి భాగాన్నీ వారు పవిత్రంగా భావించారని తెలిపారు.

### సోమనాథ్ ప్రాచీన ప్రతిధ్వనులు వినండి

వెయ్యేళ్ల అసాధారణ కృషి, త్యాగాలను స్మరించుకుంటూ రాబోయే వెయ్యి రోజులపాటు సోమనాథ్‌లో ప్రత్యేక పూజలు జరుగుతాయని మోదీ వెల్లడించారు. ఈ ఉత్సవాల కోసం చాలామంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి విరాళాలు ఇస్తుండడం సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. భక్తితో ఉప్పొంగిపోవడమే కాకుండా క్షీణించని, అఖండమైన, ఎవరికీ లొంగని నాగరిక స్ఫూర్తి స్పందనను సైతం అనుభూతి చెందుతారని వివరించారు. భక్తులు భారతదేశ అజేయ స్ఫూర్తిని తెలుసుకుంటారని, ఎన్ని కుటిల యత్నాలు జరిగినా భారతీయ సంస్కృతి ఎందుకు అజేయంగా నిలిచి ఉందో అర్థం చేసుకుంటారని తెలియజేశారు. సోమనాథ్‌కు వెళ్తే విజయ దృశ్యాన్ని వీక్షించే అవకాశం లభిస్తుందని, అది కచ్చితంగా మరపురాని అనుభూతినిస్తుందని వెల్లడించారు. సోమనాథ్ ఆలయంపై జరిగిన తొలి దాడికి వెయ్యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది ఆరంభంలో ఆలయాన్ని దర్శించానని, సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొన్నానని ప్రధానమంత్రి గుర్తుచేశారు. పునరుద్ధరించిన ఆలయాన్ని ప్రారంభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నెల 11న మళ్లీ అక్కడికి వెళ్లబోతున్నానని చెప్పారు. ఆరు నెలల కంటే తక్కువ వ్యవధిలోనే సోమనాథ్‌లో రెండు ముఖ్యమైన ఘట్టాలకు హాజరయ్యే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు ఉద్ఘాటించారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజుల్లో 2001 అక్టోబర్ 31న సోమనాథ్ ఆలయ 50వ వార్షికోత్సవాలు నిర్వహించినట్లు మోదీ గుర్తుచేసుకున్నారు. అదేరోజు సర్దార్ పటేల్ 125వ జయంతి వేడుకలు నిర్వహించామని, అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి, కేంద్ర హోంమంత్రి ఎల్‌కే అద్వానీ హాజరయ్యారని తెలిపారు. వికాస్ భీ, విరాసత్ బీ అనే సూత్రంతో స్ఫూర్తి పొందామని.. సోమనాథ్ నుంచి కాశీ వరకు, కామాఖ్య నుంచి కేదార్‌నాథ్ వరకు, అయోధ్య నుంచి ఉజ్జయినీ వరకు, త్రయంబకేశ్వర్ నుంచి శ్రీశైలం వరకు ఆధ్యాత్మిక కేంద్రాలను, వాటి సాంప్రదాయ స్వరూపాన్ని కాపాడుకుంటూనే, అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ప్రధాని స్పష్టంచేశారు.

# మోదీ పర్యటనతో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పు

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

హైదరాబాద్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన తెలంగాణ రాజకీయాల్లో పెద్ద మార్పు తీసుకొస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు అన్నారు. ప్రధాని పాల్గొనే సభకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. తాజాగా వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భాజపా మూడు చోట్ల విజయం సాధించడం ద్వారా మోదీకి ప్రజల్లో మరింత ఆదరణ పెరిగినట్లు స్పష్టమవుతోందన్నారు. ప్రధాని రానుండటంతో పార్టీలో నూతనోత్సాహం నిండిందని అన్నారు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే మోదీ రూ.వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నారని వివరించారు. ఈ నెల 10న హైదరాబాద్‌లో ప్రధాని బహిరంగ సభ నేపథ్యంలో సన్నద్ధత, ఏర్పాట్లపై రామచందర్‌రావు 'ఈనాడు'తో ప్రత్యేకంగా మాట్లాడారు.

### ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు..

"నేను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడినయ్యాక తొలిసారి ప్రధాని వస్తున్నారు. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని బహిరంగ సభకు ఏర్పాట్లు చేశాం. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తోపాటు రాష్ట్రంలోని భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, పదాధికారులు, ముఖ్య నాయకులంతా ఏర్పాట్లలో తలమునకలయ్యారు. దిల్లీ నుంచి ఎప్పటికప్పుడు బీఎల్ సంతోష్, తరుణ్‌చుగ్ పర్యవేక్షిస్తున్నారు. పరేడ్ మైదానంలో జరిగే సభకు తొలుత లక్ష మంది వస్తారనుకున్నాం. జోష్ చూస్తుంటే అంతకన్నా రెట్టింపు జనం వస్తారని స్పష్టమవుతోంది.

### రాష్ట్ర నేతలంతా మమేకమై..

ప్రధాని సభ ఏర్పాట్లకు సంబంధించి పార్టీ రాష్ట్ర నేతల మధ్య సమన్వయం సంపూర్ణంగా ఉంది. ముఖ్య నేతలంతా మమేకమై ప్రచారం చేస్తున్నారు. అన్ని ప్రాంతాలకు వెళ్లి సభకు తరలిరావాలని పిలుపునిస్తున్నారు. వాల్ రైటింగ్స్, బైక్ ర్యాలీలు ఇలా ఊరూవాడా పండగ వాతావరణంలో జనాన్ని ఆహ్వానిస్తున్నారు. గట్టి బందోబస్తు కోసం ఇప్పటికే డీజీపీని కలిశాం. పోలీసులు సహకరిస్తున్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా సభా ప్రాంగణం మొత్తం జర్మన్ టెంట్లు వేసి ప్రజలకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు విరివిగా ఏర్పాటు చేస్తున్నాం. మోదీ రాకతో భాగ్యనగరం మొత్తం కాషాయమయం కానుంది. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే మోదీ ఆకాంక్ష. రూ.8 వేల కోట్ల ప్రాజెక్టులను ఆయన ప్రారంభించనున్నారు. ఇందులో సెజ్‌లు, రైల్వే ప్రాజెక్టులు, పరిశ్రమలు వంటివి ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలు చేస్తూ ఉత్తరాది, దక్షిణాది మధ్య వైషమ్యాలు సృష్టించే ప్రయత్నం చేస్తోంది. ముఖ్యంగా ఇటీవల మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును అడ్డుకొంది. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు ఇచ్చిన గ్యారంటీలు నెరవేర్చలేదు. భాజపా మహిళలకు బాసటగా నిలుస్తుందనే సందేశాన్ని ప్రధాని ఈ వేదిక ద్వారా ఇవ్వనున్నారు. రాష్ట్రంలో భవిష్యత్తులో డబుల్ ఇంజిన్ సర్కారు వస్తుందని చెప్పడానికి ప్రధాని పర్యటన కీలకం కానుంది. కేరళలో ఒకప్పుడు ఒక్క భాజపా ఎమ్మెల్యే మాత్రమే నెగ్గారు. ఇప్పుడు 11 శాతం ఓట్లు వచ్చాయి. మూడు సీట్లు దక్కాయి. ఇటీవల తిరువనంతపురం మున్సిపాలిటీని కమలం పార్టీ కైవసం చేసుకొంది. ఇప్పటికే ఎంపీ స్థానం గెలుచుకొంది. ఇలా అన్ని రాష్ట్రాల్లో భాజపా బలపడుతోంది. తెలంగాణలో భారాస, కాంగ్రెస్ పాలనలో విఫలమయ్యాయి.



## వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు.

### కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ మిఠాయిల పంపిణీ.

**పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) మే 08**

తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని తిప్పాపూర్ తెలంగాణ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు లు మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పరితపించే నాయకుడని కొనియాడారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధిలో ఆయన పాత్ర చిరస్మరణీయమని, ముఖ్యంగా రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ప్రశంసించారు. పేదల కష్టాలు తెలిసిన నాయకుడిగా, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆశీస్సులతో మంత్రి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కూరగాయల కోమరయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు గౌడ్, పాత సత్యలక్ష్మి, యువకులాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, ఎర్రం రాజు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

### బోల్సా గ్రామ సర్పంచ్ సిహెచ్ సుదర్శన్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) మే 08**

నిర్మల్ జిల్లా తానూర్ మండలం లోని బోల్సా గ్రామ పంచాయతీ కి చెందిన వడఝరి గ్రామానికి చెందిన సిందే.ఉత్తం పాటిల్ ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బోల్సా గ్రామపంచాయతీ సర్పంచ్ సి హెచ్ సుదర్శన్ పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మధ్యతరగతి వారికి ఇండ్లు ఇచ్చి ఆదుకోవడం, జరుగుతుంది.ఇలాంటి స్కీమ్ ఏ రాష్ట్రంలో కూడా లేదని తెలియజేశారు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్,ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్ గారికి,మాజీఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పాటిల్, గారికి గ్రామ పంచాయతీ, ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. వారితోపాటు సచిన్ పటేల్, గ్రామ పంచాయతీ వార్డ్ సభ్యులు దిగంబర్ పాటిల్, తది తరులు పాల్గొన్నారు.

## టీవీ చూడొద్దని మందలించడంతో యువతి ఆత్మహత్య

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పుమంచిర్యాల మండల్) మే 8**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. రోటిగూడ గ్రామానికి చెందిన మోత్కూరి అక్షయ (19) అనే డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతోంది. అయితే టీవీ చూడద్దని కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు జన్నారం ఎస్సై జి. ఉదయ్ కిరణ్ తెలిపారు. అక్షయ తరచూ టీవీ చూస్తుండటంతో తల్లిదండ్రులు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు.



## జనగణ అవగాహన రన్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 8.**

జగిత్యాల జిల్లాలో జనగణన--2027 పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం " రన్ ఫర్ ద కౌంట్ " కార్యక్రమం నిర్వహించారు. మినీ స్టేడియం నుండి మున్సిపల్ పార్క్ వరకు నిర్వహించిన ఈ అవగాహన రన్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, జగిత్యాల ఆర్డీఓ, జగిత్యాల మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గారు మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రణాళికల రూపకల్పనకు జనాభా లెక్కల సేకరణ ఎంతో కీలకమని తెలిపారు. ఈసారి ప్రభుత్వం ప్రజలకు స్వీయ గణన చేసే అవకాశాన్ని కల్పించిందని పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభమయ్యే జనగణన కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ జనాభా లెక్కల్లో సరైన వివరాలు అందించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అలాగే జనగణన--2027 విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రైతులు కష్టాల్లో ఉంటే రాజకీయం చేయడం తగదు

- తడిసిన మొక్కజొన్న లు ధాన్యం కొనుగోలు చేస్తాం..
- రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 8.**



రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో రాజకీయాలు చేయడం తగదని, రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం రాత్రి జగిత్యాల జిల్లాలో కురిసిన అకాల వర్షానికి తడిసిన వారి ధాన్యం, మక్కజొన్నలను జగిత్యాల మార్కెట్ యార్డులో శుక్రవారం ఉదయం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిఏటా పంటలకు మద్దతు ధర ప్రకటించి చేతులు దులుపుకుంటుందని మంత్రి ఆరోపించారు. రైతులకు మద్దతు ధర అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ. 4వేల కోట్లు ఖర్చు చేస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం కోరి ముందుకు సాగుతుందని మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో గత ఏడాదితో పోలిస్తే పెద్ద ఎత్తున పంట దిగుబడులు వచ్చాయని మంత్రి తెలిపారు. జగిత్యాల మార్కెట్ యార్డులో 487 మంది రైతుల వద్ద 1151 మెట్రిక్ టన్నుల మక్కలు సేకరించగా ఈ ఏడాది ఇప్పటికే 697 మంది రైతుల వద్ద 2607 మెట్రిక్ టన్నుల మక్కలు కొనుగోలు చేసినట్లు మంత్రి వివరించారు. జిల్లావ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యంతో పాటు మక్కజొన్నలను కొనుగోలు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని కొంతమంది ప్రతిపక్ష నాయకులు తమ స్వార్ధ రాజకీయాల కోసం రైతులను వాడుకుంటున్నారని మంత్రి అడ్లూరి అన్నారు. రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో ప్రతిపక్ష నాయకులు రాజకీయాలు చేయడం తగదని మంత్రి హితవు పలికారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతులను ఏనాడు పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి అన్నారు. నాడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ రైతులు వరి సాగు చేస్తే ఉరే అని అన్నారని అప్పుడు జిల్లా మంత్రిగా ఉన్న ఒక నాయకుడు ధాన్యం క్వింటాలకి నాలుగు నుంచి ఎనిమిది కిలోల అదనపు తూకం వేస్తే రైస్ మిల్లర్ వద్దకు వెళ్లి మాట్లాడుకోమని అన్నారని మంత్రి అడ్లూరి అన్నారు. ఫ్యూచర్ సిటీపై మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో రానున్న రోజుల్లో మరింత ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ముందు చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఫ్యూచర్ సిటీకి అభివృద్ధి చేస్తున్నారని ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా రాష్ట్రానికి వివిధ పనుల ద్వారా ఆదాయం పెరుగుతుందని మంత్రి అడ్లూరి అన్నారు. జిల్లాలోని వరి రైతులు, మొక్కజొన్న రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మార్కెట్ యార్డుల్లో ఉన్న చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కొనుగోలు ఆలస్యానికి కేంద్ర ప్రభుత్వ తీరు కారణమని మంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆన్లైన్ యాప్ ద్వారా 15 రోజులపాటు కొనుగోలులో జాప్యం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక చొరవ తీసుకొని పాత పద్ధతిలోని ధాన్యం కొనుగోలుకు అనుమతి ఇచ్చారని మంత్రి వివరించారు. రవాణా, హమాలి సమస్యలను పరిష్కరించి కొనుగోలు వేగవంతం చేస్తామని మంత్రి వివరించారు. మంత్రి వెంట జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పశు పోషణ పై ప్రత్యేక దృష్టి సారించాలి..

- పశువులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుతాం..
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 08**



జగిత్యాల జిల్లా పెగడపల్లి పశు పోషణపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని, పశుపోషణ చేస్తున్న రైతులకు ప్రభుత్వపరంగా అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పెగడపల్లి మండలంలో సుమారుగా 27 వేల గొర్రెలు, మేకలు, 6వేలకు పైగా ఆవులు, గేదెలు ఉన్నాయని మంత్రి తెలిపారు. జిల్లాలో పెద్ద ఎత్తున పశుపోషణ చేస్తున్న పెగడపల్లి మండలం పశు పోషకుల కొరకు కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. పెగడపల్లి మండలంలో పశువుల కొరకు వెటర్నరీ సబ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పశువులకు కావలసిన మందులను అందుబాటులో ఉంచుతామని మంత్రి తెలిపారు. పశువులకు సంబంధించిన ఇన్సూరెన్స్ విషయంలో ఉన్న సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రైతులు పశుసంపద పెంపు పై దృష్టి సారించాలని ఇందుకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహం అందిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

## పద్మావతి బేకరీలో రెవెన్యూ అధికారుల తనిఖీలు.. పట్టుబడ్డ అక్రమ సబ్సిడీ గ్యాస్..

**మంథని, మే-08(ప్రజాతీర్పు)**




మంథనిలోని పద్మావతి బేకరీలో అక్రమంగా సబ్సిడీ గ్యాస్ ఉపయోగిస్తున్నారనే ఫిర్యాదులపై స్పందించిన రెవెన్యూ అధికారులు శుక్రవారం బేకరీలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా అక్రమంగా వినియోగిస్తున్న సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌ను అధికారులు పట్టుకున్నారు. సామాన్య ప్రజలు గ్యాస్ కోసం నెలల తరబడి ఎదురు చూస్తున్నప్పటికీ అందాల్సిన సబ్సిడీ గ్యాస్, గ్యాస్ ఏజెన్సీల ద్వారా అక్రమంగా బేకరీలు, హోటళ్లకు చేరుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హోటళ్లు, బేకరీ యజమానులు బ్లాక్‌లో గ్యాస్ సిలిండర్లను మూడు వేల రూపాయల వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఈ విధంగా అధిక ధరలకు గ్యాస్ కొనుగోలు చేసిన హోటల్, బేకరీ యజమానులు ఆ భారాన్ని సామాన్య ప్రజలపై మోపుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సబ్సిడీ గ్యాస్‌ను సరైన సమయంలో అర్హులైన ప్రజలకు అందించాలని, బ్లాక్‌లో అధిక ధరలకు సబ్సిడీ గ్యాస్ విక్రయిస్తున్న గ్యాస్ ఏజెన్సీలపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో సబ్సిడీ గ్యాస్‌ను అక్రమంగా బేకరీలు, హోటళ్లకు విక్రయించకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ కోరుతున్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**రామడుగు, మే 08 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని గుండి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో షానగర్ మరియు గుండి సబ్‌స్టేషన్లలో శనివారం నిర్వహించనున్న మరమ్మతుల పనుల కారణంగా ఆయా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు గుండి ఏఈ కొమ్ము కమలేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.నేడు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు షానగర్, గుండి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

### పశువైద్య ఆరోగ్య & పశు సంపద సంతానోత్పత్తి మెగా శిబిరం నిర్వహణ

**బీర్పూర్ మండలం, మే 8 (ప్రజా తీర్పు)**



బీర్పూర్ మండలంలోని లితుంగూర్.గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో "పశువైద్య ఆరోగ్య ఢ పశు సంపద సంతానోత్పత్తి మెగా శిబిరం" విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిబిరంలో మొత్తం 102 పశువులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు అందించబడినవి. ఈ కార్యక్రమానికి మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులుఢ స్థానిక తుంగూరు గ్రామ సర్పంచ్ శ్రీ అర్షకోట రాజగోపాల్ రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అలాగే రంగసాగర్ సర్పంచ్ శ్రీ బోడ సాగర్ గారు, తుంగూరు గ్రామ ఉప సర్పంచ్ శ్రీ లింగన్న గారు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల వెటర్నరీ డాక్టర్ జనుగామ సునీల్ , లైవ్ స్టాక్ అసిస్టెంట్ గణేష్ సహాయక సిబ్బంది సతీష్, అరుణ్, సాయి, ప్రవీణ్ పాల్గొని పశుపోషకులకు విలువైన సూచనలు అందించారు.శిబిరంలో పశువుల ఆరోగ్య పరీక్షలు, అనారోగ్య పశువులకు చికిత్సలు, కృత్రిమ గర్భధారణ సేవలు, గర్భధారణ పరీక్షలు, సంతానోత్పత్తి చికిత్సలు, పశుగ్రాసాల సాగు, సెక్స్ సార్టెడ్ సెమెన్ వినియోగం, ఆధునిక పాడి యాజమాన్య పద్ధతులు తదితర అంశాలపై పశుపోషకులకు విస్తృత అవగాహన కల్పించబడింది. అదేవిధంగా సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజాప్రతినిధులు మరియు పశు పోషకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేసినందుకు పశుసంవర్ధక శాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది....


# విద్యా ప్రగతికి ప్రణాళికాబద్ధంగా అడుగులు

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 08(ప్రజాతీర్పు)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్నతో పాటు సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మే 11 నుండి 17 వరకు చేపట్టనున్న వారాంత కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో ఇప్పటికే పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులకు శంకుస్థాపనలు చేయాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యతనిస్తూ, ఇంటర్మీడియట్ విద్యార్థుల రెమెడియల్ తరగతులు పూర్తి చేసి, పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక రెమెడియల్ తరగతులను ప్రారంభించాలని తెలిపారు.ఏడు రోజుల ప్రణాళికలో భాగంగా పలు వినూత్న కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. "సెలెక్టివ్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్" కింద నియోజకవర్గ స్థాయిలో సర్పంచులకు ప్రత్యేక వర్క్‌షాపులు నిర్వహించి, పాఠశాలల అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా "జయశంకర్ బడిబాట", మెగా టీచర్-పేరెంట్ మీటింగ్, లైబ్రరీ డే, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. విద్యార్థుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు "కళావైభవం" పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, వారాంతంలో "విద్యా విజయోత్సవం" ఘనంగా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తాండూర్ మండల వారికి కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) మే 8**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గ తాండూర్ మండల కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ తాండూర్ తహసిల్దార్, తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా ఎక్స్ ఎంపీపీ శంకర్, తాండూర్ సర్పంచ్ సురేష్, సింగిల్ విండో డైరెక్టర్ మాసాడి తిరుపతి, అచ్చులాపూర్ సర్పంచ్ శ్రీనివాస్,తాండూర్ ఉపసర్పంచ్ సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ భూమయ్య, రామకృష్ణ,కోరల శంకర్, తదితరులు పాల్గొన్నారు.



## 13వ వార్డులో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన టీపీసీసీ ఓబీసీ స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్

**(వి.వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల షాప్ రిపోర్టర్) మే 8**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం13వ వార్డు గంగారాం నగర్ గాంధీనగర్ లకు చెందిన మాచర్ల నాగమణి దొడ్ల సంధ్య కూతుర్ల కళ్యాణ లక్ష్మి చెక్కులను శు క్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, చేతుల మీదుగా టి పి సి సి ఓ బి సి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ పలు వార్డుల కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వ్యవసాయంలో ఆధునికతకు యాంత్రీకరణ కీలకం

**మంథని, మే-08(ప్రజాతీర్పు)**

మంథని మండలం గుంజపడుగు గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల పోలాస, జగిత్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ పి. అరుణ్ కుమార్, డాక్టర్ టి. శ్రావణ్ రైతులకు ఆధునిక వ్యవసాయ యాంత్రికరణ పరికరాలపై అవగాహన కల్పించారు. భూమి సిద్ధం చేయడం నుంచి పంట కోత వరకు ఉపయోగించే మోల్డ్ బోర్డు నాగలి, డిస్క్ నాగలి, కల్టివేటర్, రోటవేటర్, డ్రోన్లు వంటి యంత్రాల వినియోగం, వాటి ప్రయోజనాలపై వివరించారు. యాంత్రికరణ ద్వారా ఖర్చులు తగ్గడంతో పాటు సమయం ఆదా అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అంజనీ మిశ్రా, మండల వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య, గ్రామ విస్తరణ వ్యవసాయ అధికారి శివ కుమార్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.




## జనగణనపై అవగాహన కల్పించేందుకు భారీ మారథాన్ నిర్వహణ

జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,మే 08,(ప్రజాతీర్పు ):**

దేశాభివృద్ధికి కీలకమైన జనగణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్మల్ పట్టణంలో భారీ మారథాన్ నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం నుండి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు నిర్వహించిన ఈ మారథాన్‌ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, దేశ ప్రగతి, ప్రణాళికాబద్ధ అభివృద్ధికి జనగణన అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రక్రియ అని తెలిపారు. జనాభా లెక్కల ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు రూపొందించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల ప్రణాళిక చేపడుతుందని వివరించారు.జనగణన-2027లో భాగంగా ప్రతి పౌరుడు "స్వీయ గణన" (సెల్ఫ్ ఎనుమరేషన్ ) విధానంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు చేసుకోవాలని కోరారు. అవగాహన లేని వారికి ఇతరులు సహకరించాలని, సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, సి పి ఓ జీవరత్నం, డి వై ఎస్సీ్ ఓ కాంత్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, ఎల్‌డీఎం రామ్ గోపాల్, డీపీఓ శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ పీజీ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కల్వచర్ల గ్రామానికి గర్వకారణంగా నిలిచిన నవ్యశ్రీ రాష్ట్ర స్థాయి ర్యాంకుకు ఘన సన్మానం

**రామగిరి, మే 08 (ప్రజాతీర్పు)**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఇటీవల రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన వేముల వెంకన్న - సువర్ణ దంపతుల కుమార్తె నవ్యశ్రీ రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఆదిలాబాద్ జిల్లా లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలికలలో చదివిన నవ్యశ్రీ ఎంపీసీ విభాగంలో 991 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో నవ్యశ్రీకి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ అలాగే ఉమ్మడి కమాన్ పూర్ మండలం మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ.. ఆడపిల్లల విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి కాలంలో అమ్మాయిలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ ముందుకు సాగుతున్నారని, నవ్యశ్రీ సాధించిన విజయం గ్రామంలోని విద్యార్థినులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, చదువు ద్వారా వారు ఉన్నత స్థానాలకు చేరుకుని కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కస్ప మహేందర్, వార్డు సభ్యులు మల్యాల పద్మ, పల్లెర్ల భాగ్యలక్ష్మి, మల్యాల శారద పాల్గొని నవ్యశ్రీని అభినందించారు. అలాగే గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయి

- అఖిల భారత యాదవ మహాసభ యువత రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్
- అంబారిపేట లో క్రీడాకారులకు క్రికెట్ కిట్ ల పంపిణీ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 08:**



తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామం లో యువ క్రీడాకారులకు ప్రభుత్వం అందజేసిన క్రికెట్ కిట్ లను కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అఖిల భారత యాదవ మహాసభ యువత రాష్ట్ర కార్యదర్శి ఎలుక రాజు యాదవ్ అంబేడ్కర్ విగ్రహ ఆవరణలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు క్రికెట్ కిట్ లు అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు రాజు యాదవ్ తో పాటు గ్రామ క్రికెట్ క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మంచినీళ్ల కుమారస్వామి, దూట సత్యం, బందరకంటి పవన్, దర్శనాల రవీందర్, నాయకులు జాడి రాజేశం, తనుగుల సత్యనారాయణ గౌడ్, ఆరెల్లి మహేష్, దుంపేటి చంద్రయ్య, కేడం చంద్రయ్య, అల్లంల రాయమల్లు, మోతే సత్యం, ఆరెల్లి సత్యం, అల్లంల రాజయ్య, ఆరెల్లి అనిల్, శ్రీహరి, గ్రామంలోని క్రీడాకారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



## సీతాళమ్మ మడలేశ్వర విగ్రహ ప్రతిష్టలో పాలుగోన్న రసమయి

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) మే 8**

మండల కేంద్రంలో సీతాలమ్మ మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా మానకొండూర్ మాజీ శాసనసభ్యుడు రసమయి బాలకిషన్ దర్శనం చేసుకున్నారు. అనంతరం రజక సంఘం నాయకులు ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె నరసింహ రెడ్డి,ఫ్యాక్స్ వైస్ చైర్మన్ గౌడుగు తిరుపతి, లక్ష్మారెడ్డి,మాజీ వార్డు సభ్యులు చేరాల ప్రభాకర్, మామిడి తిరుపతి, మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు చలువాల సతీష్, రజక సంఘం అధ్యక్షులు లింగంపల్లి రవీందర్, అంతగిరి భాస్కర్, అలవాల రాజేశం, సలీం,దుర్శెట్టి బాలయ్య, సిరికొండ రాజు, అంతగిరి శ్రీనివాస్ దురిశెట్టి లింగయ్య, సిరికొండ పరశురాం, సిరికొండ దేవయ్య, అంతగిరి హరికృష్ణ, దురుశెట్టి శశిధర్, రజక సంఘం సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సుర్జాపూర్ గ్రామపంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

**ఖానాపూర్,మే 8(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామపంచాయతీని సందర్శించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.గ్రామంలోని నర్సరీ,సెగ్రిగేషన్ షెడ్,చలివేంద్రం, శానిటేషన్ పనులను పరిశీలించి అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు.సెగ్రిగేషన్ షెడ్‌లో తడి, పొడి చెత్తను వేరు చేసి కంపోస్ట్ తయారీని సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.అలాగే గ్రామపంచాయతీలో పెండింగ్‌లో ఉన్న టాక్స్ కలెక్షన్‌ను త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బకశెట్టి వెంకట రాములు,ఉపసర్పంచ్ కడమంచి లక్ష్మణ్, ఎంపీఓ రత్నాకర్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**హుస్నాబాద్ మే 08 ప్రజాతీర్పు**



హుస్నాబాద్ పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వార్డు ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య పెళ్లిరోజు సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ డైరెక్టర్ గట్టు సాయి కృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 11 వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. గత పదేళ్లలో హుస్నాబాద్ అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో జిల్లాలోనే హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. గత ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు కొండ రజిత, బూరుగు లత, సావుల మంజుల, కేశవేణి రమేష్, బత్తుల స్వరూప,కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి వెంకటరమణ, శ్రీ రేణుక ఎల్లమ్మ డైరెక్టర్ గట్టు సాయి కృష్ణ , పూదరి శ్రీధర్, గట్టు శ్రీనివాస్, పూదరి సత్యం, గడిపే రాజేశ్వర్, పూదరి సత్యం, జక్కని సాగర్, బైరి రవి, కంసాని శంకర్, కంసాని రాజు, కంసాని ఈశ్వర్, కంసాని శశి, పూదరి పృధ్వి, పూదరి రితిక్ కుమార్, పూదరి శివదక్షిత్, గట్టు రామకృష్ణ, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనతో జన గణన సులభతరం

## జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) మే 8**

జనగణన 2027లో భాగంగా స్వీయ గణనతో కార్యక్రమం సులభతరం అవుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐ. బి. చౌరస్తా నుండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వరకు చేపట్టిన మారథాన్ వాక్ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వి. రాములు, మంచిర్యాల ఎ. సి. పి. ప్రకాష్, జిల్లా షెడ్యూల్డ్ కలముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడాసేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా ఉపగణాంక అధికారి రాజేందర్ ఇతర అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ గణనపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు మారథాన్ వాక్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరికీ తెలిసేలా ప్ల కార్డులు ప్రదర్శించడంతో పాటు ప్రజలను స్వీయ గణనలో



భాగస్వాములు కావాలని కోరుతూ నినాదాలు చేయడం జరిగిందని తెలిపారు. మన వివరాలు మనమే నమోదు చేద్దామని, స్వీయ గణనతో జనగణన సులభతరం అవుతుందని, జన గణన విజయవంతం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఖచ్చితమైన జనాభా గణాంకాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపకల్పనకు ఎంతో కీలకమని తెలిపారు. ప్రజలు స్వీయ గణన సదుపాయాన్ని వినియోగించుకుని ఈ నెల 10వ తేదీలోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వీయ గణన పూర్తి చేసి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యంలో కావాలని తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ద్వారా స్వీయ గణనపై పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, యువత, ప్రజలు పాల్గొన్నారు.



# ఉచిత కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన

**ఖానాపూర్,మే 8(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపల్ 5వ వార్డులో కౌన్సిలర్ మేష పోసమ్మ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. 5వ వార్డు కాలనీ ప్రజలతో పాటు ఖానాపూర్ పట్టణంలోని వివిధ వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. శిబిరంలో వైద్యులు ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు ఈ కార్యక్రమాన్ని వెడ్మ బొజ్జు పటేల్ సందర్శించి,ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ మేష పోసమ్మ సేవలను కొనియాడారు. ప్రజలకు ఉపయోగపడే ఇలాంటి వైద్య శిబిరాలు మరింతగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజుర సత్యం, పోలంపల్లి రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్,స్థానిక నాయకులు,కార్యకర్తలుప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ఎఫ్‌సీఎల్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు టీయూసీఐ మద్దతు

## కార్మిక హక్కులను కాలరాస్తే సహించేది లేదన్న నాయకులు

**గోదావరిఖని మే 8,( ప్రజాతీర్పు)**

రామగుండంలోని ఆర్ఎఫ్‌సీఎల్ సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన సమ్మెకు టీయూసీఐ జిల్లా నాయకత్వం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రావు యూనియన్ అధ్యక్షుడు నేలకంటి రాము ఆధ్వర్యంలో కొనసాగుతున్న సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, కోశాధికారి ఇనుగాల రాజేశ్వర్ మాట్లాడుతూ కార్మికుల శ్రమను యాజమాన్యం దోపిడీ చేస్తోందని ఆరోపించారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి సౌకర్యం, ఈపీఎఫ్--ఈఎస్ఐ సహాయ కేంద్రం ఏర్పాటు, కార్మికుల పిల్లలకు విద్యలో ప్రాధాన్యం, భద్రతా పరికరాల కల్పన, తాగునీటి సౌకర్యం, బోనస్‌లు, గ్యాస్ భత్యాల పెంపు వంటి డిమాండ్లను అమలు చేయాలని కోరారు. వేధింపుల పేరుతో తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న ఆర్ఎఫ్‌సీఎల్ పరిశ్రమలో కార్మిక హక్కులను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని నాయకులు విమర్శించారు. స్థానిక కార్మికులను పక్కనబెట్టి ఇతర రాష్ట్రాల కార్మికులతో పనులు చేయిస్తూ సమ్మెను విచ్ఛిన్నం చేసేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కార్మికులు ఐక్యంగా పోరాడి ఈ ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో కన్నూరి భాగ్యలక్ష్మి శంకర్, బెంద్రం రాజిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, ఎలుకలపల్లి మాజీ ఉపసర్పంచ్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి), మే 08 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ ( వెల్గటూర్, ఎండపల్లి) మండలాల్లో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ శిబిరం , సబ్సిడీపై గడ్డి విత్తనాల పంపిణీ, కాఫ్ ర్యాలీ నిర్వహించినట్లు వెల్గటూర్ మండల పశువైద్యాధికారి డా. పోల్సాని శ్రీ ప్రియ, ఎండపల్లి మండల పశు వైద్యాధికారి డా. బూర మనోజ్ గౌడ్ లు పేర్కొన్నారు. ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో 40 దూడలకు ఉచిత నట్టల మందు పంపిణీ, 25 కిలోల గడ్డి విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందజేసి .41 ఆవులు, గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించినట్లు డా. మనోజ్ గౌడ్ తెలిపారు. వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట గ్రామంలో నిర్వహించిన శిబిరంలో 58 పశువులకు, 48 గొర్రెలు, మేకలకు చికిత్స అందజేసినట్లు డా.శ్రీప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట, మొక్కట్రావుపేట గ్రామాల సర్పంచ్ లు జీరెడ్డి మహేందర్ రెడ్డి, కూస లక్ష్మణ్ యాదవ్, కరీంనగర్ డైరీ పాలకేంద్ర చైర్మన్ తాటికొండ కిషన్ రావు, పశు వైద్య సిబ్బంది శాఖపురం రాజేందర్, ఆకుల నాగరాజు, కేశవేణి కుమార్, నవీన్, సంధ్య, రాంకుమార్, నారాయణ చంద్రయ్య, ఆయా గ్రామాల రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 10వ వార్డ్ అభివృద్ధికి మరో ముందడుగు

- రితీష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఎంపీ గెడం నాగేష్ ను కలిసిన వార్డు కౌన్సిలర్ సింధుజ ప్రకాష్ గౌడ్

**ఖానాపూర్,మే 8(ప్రజా తీర్పు ప్రతినిధి):**

నిర్మల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రితీష్ రాథోడ్ ఆధ్వర్యంలో 10వ వార్డ్ కౌన్సిలర్ బండి పెల్లి సింధుజ ప్రకాష్ గౌడ్ అదిలాబాద్ ఎంపీ గెడం నాగేష్ ను కలిశారు. ఈ సందర్భంగా 10వ వార్డులో అంగన్‌వాడీ స్కూల్ భవన నిర్మాణానికి సంబంధించిన సాంక్షన్ లెటర్‌ను ఎంపీ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ పదవ వార్డులో అంగన్వాడి స్కూల్ భవనం నిర్మాణంతో స్థానిక చిన్నారులకు మెరుగైన వసతులు కలిగిన విద్యా వాతావరణం అందుబాటులోకి రానుందని తెలిపారు. వార్డు అభివృద్ధికి సహకరించిన ఎంపీ గెడం నాగేష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరే సుభాష్,జక్కుల ఆంజనేయులు, అమరకొండ రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు



**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) మే 8.**

జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం స్థానిక తహసిల్ చౌరస్తా యందు జగిత్యాల న్యాయ వాదుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా భారీ కేకు కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించి సంబరాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో కీలక పాత్ర వహిస్తున్న మంత్రి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నాయకులు కొనియాడారు. న్యాయవాది గుంటి జగదీశ్వర్, ఎస్.పి. సుబ్రహ్మణ్యం, రవీందర్ గౌడ్, మహ్మద్ సలీమ్, మానాల వెంకటరమణ, కరబుజ నర్సయ్య, బి. సి సంగం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, అరె శంకర్, ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ అధ్యక్షుడు సుధాకర్ రావు, బి. సి నాయకులు మానాల కిషన్ , కాంగ్రెస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# డీజీపీ సీవీ ఆనంద్‌ను కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**హైదరాబాద్, మే 08 (ప్రజాతీర్పు ప్రతినిధి)**




ఇటీవల తెలంగాణ డీజీపీ గా బాధ్యతలు చేపట్టిన సివి ఆనంద్ ను చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం శుక్రవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ నగరంలో ఇటీవల జరిగిన పీఎంజే జ్యువెలరీ దొంగతనం కేసులో నిందితులను త్వరితగతిన పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డీజీపీని కోరారు. అలాగే కరీంనగర్‌లో ఇటీవల బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలపై కూడా పోలీసులు తగిన చర్యలు తీసుకుని శాంతిభద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేసినట్లు సమాచారం.

# మహిళా కార్మికురాలిపై అసభ్య పాటల ప్రచారాన్ని ఖండించాలి

## దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి : కే జ్యోతి

**గోదావరిఖని మే 8,( ప్రజాతీర్పు)**



సింగరేణిలో పనిచేస్తున్న మహిళా కార్మికురాలిని లక్ష్యంగా చేసుకుని అసభ్య పదజాలంతో పాటలు రూపొందించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడాన్ని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే జ్యోతి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ.. సింగరేణి వ్యాప్తంగా అనేక మంది మహిళా కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, ఇప్పటికే పని ప్రదేశాల్లో వివక్ష, అవమానాలను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో కొందరు మహిళా కార్మికురాలిపై అసభ్యకర పాటలు రూపొందించి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మహిళలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఏవైనా సమస్యలు ఉంటే చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని, కానీ మహిళల మనోభావాలను దెబ్బతీసేలా సోషల్ మీడియాలో అవమానకర ప్రచారం చేయడం తగదన్నారు. మహిళలను కించపరిచే విధంగా పనిగట్టుకుని ప్రచారం చేయడం వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 08**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డులో వడ్ల కొనుగోలు చేయడం జరుగుతుంది. ఇప్పటి వరకు గొల్లపల్లి మార్కెట్ గదిలో ప్రతి రోజు 3 కాంటాలు వడ్ల కొనుగోలుకు 1 కాంటా మక్కలు తూకం వేయడానికి ఉన్నవి. ప్రతి రోజు మూడు లారీలు మార్కెట్ యార్డు నుండి రైస్ మిల్లు కి వెళ్ళడం జరుగుతుంది. కేవలం గొల్లపెల్లి మార్కెట్ నుండి ఎప్పటి వరకు 26 లారీలు రైస్ మిల్లు కి పంపడం జరిగింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ప్రతి గింజని ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుందని అన్నారు. గౌరవ తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఎప్పటికప్పుడు వడ్ల కొనుగోలుకు సంబంధించి అధికారులతో మాట్లాడుతూ రైతులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దు



తడిసిన ప్రతి గింజని ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుంది అన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ అధికారములో ఉన్నపుడు కింటాలుకి 10 కిలోల వరకు వడ్లు దోచుకోవడం జరిగింది. అంతే కాకుండా రైతులని రైస్ మిల్లు కాడికి వెళ్లి రైతులే మిల్లర్లతోని మాట్లాడుకొనే పరిస్తితి ఉండే ఇప్పుడూ రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా వడ్లు కొనుగోలు చేస్తాం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సారి వడ్లు కొనుగోలు చేయడానికి కొత్తగా అప్ మరియు వడ్ల బస్తాలు తరలించే లారీలకి జిపిఆర్ఎస్ పెట్టడం వలన దాని ద్వారా కొనుగోలు కేంద్రాలు 10 రోజులు ఆలస్యం కావడం జరిగింది. గత రెండు పంటలకి సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన వడ్లను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయక అట్టి వడ్ల బస్తాలు రైస్ మిల్లులోనే ఉండడం వలన కొంత ఇబ్బంది జరిగింది. అట్టి విషయమై మంత్రి అధికారులతో మరియు రైస్ మిల్లు యజమ్యనంతో మాట్లాడటం జరిగింది రైతు ఎవరుబ్కూడా అధైర్య పడవద్దు అన్నారు. ఒకటి రెండు రోజులు ఆలస్యం అయిన రైతుల యొక్క ప్రతి గింజని రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా కొనుగోలు చేస్తుంది రైతులు ఎవరు కూడా ఆదైర్యపడవద్దు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్ సర్పంచులు కాసరపు భవాని అరవింద్ గౌడ్ జెల్ల అఖిల అనిల్ కుమార్ బెక్కం గంగారం కొక్కుల జలంధర్ ఆకుల సుమన్ గౌడ్ బుర్ర సుధారాణి భూమయ్య మ్యాక స్వామి మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్ శనిగారపు మల్లేశం మాజీ ఎంపీటీసీ లంబ లక్ష్మణ్ మాజీ ఉపసర్పంచ్ కొండా వెంకటేష్ గౌడ్ నాయకులు కచ్చు మల్లయ్య చెవులమద్ది గంగాధర్ గంగరాజం లాగ్పతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్ సీఎంగా సువేందు అధికారి ప్రకటించిన అమిత్ షా.. నేడు ప్రమాణ స్వీకారం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ తదుపరి సీఎంగా బీజేపీ నాయకుడు సువేందు అధికారి నియమితులయ్యారు. పశ్చిమ బెంగాల్‌లో ఏర్పడిన తొలి బీజేపీ ప్రభుత్వానికి సారథిగా ఆయన నిలువనున్నారు. బీజేపీ శాసనసభాపక్ష నాయకుడిగా సువేందు అధికారి ఎన్నికైనట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. కోల్‌కతాలో జరిగిన బీజేపీ సమావేశంలో అమిత్ షా మాట్లాడుతూ నేటి విజయం అనేక కోణాల నుంచి అత్యంత ముఖ్యమైనదని, వందేండ్ల సైద్ధాంతిక ప్రయాణం తర్వాత ఈరోజు గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు ప్రతిచోటా బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడ్డాయని అన్నారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌లో శనివారం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో బెంగాల్‌లో కొత్త బీజేపీ ప్రభుత్వం ప్రమాణం చేయనున్నది. బెంగాల్ ప్రభుత్వం అధికారిక ఏర్పాటు ప్రక్రియకు ముందు లోక్‌భవన్ వద్ద సన్నాహాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతి కోరుతూ సువేందు అధికారి గవర్నర్‌ను కలిశారు. బెంగాల్ ఎన్నికల ప్రచారంలో స్థానిక పుత్రుడినే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటామని బీజేపీ నాయకులు పదేపదే ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల్లో బీజేపీ గెలుపొందిన తర్వాత సువేందు అధికారి పేరే ముఖ్యమంత్రి ఎంపికలో ముందుగా తెరపైకి వచ్చింది.



# అక్కన్నపేటలో బీజేపీ ఆందోళన కార్యక్రమం

- ఎమ్మెల్యే స్థాయిని మరిచిన కౌశిక్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి.
- బండి సంజయ్‌కు క్షమాపణ చెప్పాలని బిజెపి నాయకుల డిమాండ్

**హుస్నాబాద్ మే 08 ప్రజాతీర్పు**

అక్కన్నపేట మండల కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ నాయకులు దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తోట స్వరూప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే స్థాయిని మరిచి దిగజారుడు వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి బండి సంజయ్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రజాప్రతినిధి, వ్యక్తిగత విమర్శలు చేస్తూ దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని, ఇలాంటి వ్యాఖ్యలు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. అలాగే తెలంగాణ ప్రజలకు, బీజేపీ కార్యకర్తలకు క్షమాపణ చెప్పాలని, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ ప్రజల కోసం చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వ పనితీరుపై ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, సీనియర్ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్, ఇరుగు దిండ్ల రాజ్ కుమార్, గుగులోత్ తిరుపతి నాయక్, లక్పత్ నాయక్, జంగపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎల్లం, ఎమ్. సమ్మిరెడ్డి, నాయకులు తీగల చంద్రం, బానోత్ అనిల్ కుమార్, లావుడియా రైనా నాయక్, కోమటి శ్రీనివాస్, బత్తిని జీవన్ గౌడ్, కొండ్ల సంజీవరెడ్డి, నేరెళ్ల రమేష్, ఇటుకల రాజశేఖర్, ఆవుల కుమార్, జీల కనకయ్య, వికాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# బుగ్గారం మండల రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దు...

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 08**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం గౌరవ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ గారు బుగ్గారం మండలం యశ్వంత్ రావు పేట్, శేఖల్ల, గోపాలపూర్, సిరికొండ, మద్దునూర్ గ్రామాల వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వేముల సుభాష్ గారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మి రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దు అని భరోసా ఇచ్చారు. రాష్ట్ర మంత్రీ శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి సహకారం తో అకాల వర్షానికి తడిచిన వడ్లను కూడా ఎలాంటి తప్పా తాలు నిబంధనలు లేకుండా కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు బీర్పూర్ తిరుపతి, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, శేఖల్ల సర్పంచ్ పర్సా రమేష్, చిన్నాపూర్ సర్పంచ్ గట్టు శారద గంగారాం చందయ్యపల్లె సర్పంచ్ గాదె మహేష్,మాజీ సర్పంచ్ తాండ్ర సత్యనారాయణ రావు,బత్తుల తిరుపతి ,గజ్జెల విజయ్ బండారి మహేష్,రెంటం శ్రీధర్,కుంట మహేష్ ,గాలిపెల్లి వెంకన్న,తదితరులు పాల్గొన్నారు



# భగ్గు మన్న పొత్తూరు రైతులు ఇసుక రిచ్ క్యాన్సిల్ చేయండి

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) మే 8**

పొత్తూరు గ్రామ పరిధిలో మానేరువాగులో అక్రమంగా చేపడుతున్న ఇసుక తవ్వకాలపై రైతులు, గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పొత్తూరు బ్రిడ్జి సమీపంలోని మానేరువాగు నుంచి ఎల్ఎండీ వరకు గురువారం ఒక ప్రైవేట్ కంపెనీకి చెందిన రెండు హిటాచీ ప్రొక్లైన్లతో ఎలాంటి స్పష్టమైన అనుమతులు లేకుండానే ఇసుక తవ్వకాలు చేస్తే భూగర్భ జనాల్లో నీళ్లు లేక బోర్లు ఎండిపోవడం జరుగుతుంది అని ఆందోళన చేయడంతో తాసిల్దారు వచ్చి ఇరిగేషన్, మైనింగ్ అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు మరియు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్య- ఉపాధి అవకాశాలు నిర్వహణ గూర్చి విద్యా శాఖ అధికారులకు దిశా నిర్దేశం

జిల్లా కలెక్టర్ కె. హైమావతి,,,

**సిద్దిపేట మే 8(ప్రజా తీర్పు జిల్లా ప్రతినిధి ):**



శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఈ వారం మే 11 నుండి 16 వరకు విద్య- ఉపాధి అవకాశాలు నిర్వహణ గూర్చి విద్యా శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి జూమ్ సమావేశం ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియలో ఈ వారం మే 11 నుండి 16 వరకు విద్య- ఉపాధి అవకాశాలు కార్యక్రమాలను రోజు వారిగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పగడ్బందిగా నిర్వహించాలని విద్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్య ఉపాధి అవకాశాలను కల్పించడం మొదటి ప్రాధాన్యతగా తీసుకుందని అమ్మ ఆదర్శ పాఠశాల లో చేపట్టిన పనులు, జూన్-2 నుండి చేపడుతున్న బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు ప్రక్రియ, జయశంకర్ బడి బాట కార్యక్రమం, పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, తల్లిదండ్రులను ప్రజాప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చెయ్యాలి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ఎక్కువ మొత్తంలో చెరిపించేలా ఒక పండగ వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారీ శ్రీనివాస్ రెడ్డి, టి జి ఈడబ్ల్యూఐడిసి ఈ ఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కులపై ప్రధాని దృష్టి సారించాలి

## మోదీకి బహిరంగ లేఖ రాసిన ఆకుల స్వామి వివేక్ పటేల్

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), మే 8:**



బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ పర్యటనకు రానున్న ప్రధాని నరేంద్ర మోదీ కి ఆయన బహిరంగ లేఖ రాశారు. దేశంలో బీసీలు అధిక జనాభా కలిగిన వర్గమైనప్పటికీ చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లే పార్లమెంట్, అసెంబ్లీల్లో బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చూపిన చొరవనే బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా కేంద్రం ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు పంపిన బిల్లుపై కేంద్రం ఇప్పటికీ స్పందించకపోవడం విచారకరమన్నారు. జనగణనలో కులగణన తప్పనిసరిగా చేపట్టి బీసీల అసలు జనాభా, వెనుకబాటుతనాన్ని గుర్తించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ప్రస్తుత కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయని, బీసీల అభివృద్ధి, విద్య, వైద్యం కోసం ప్రత్యేకంగా భారీ నిధులు కేటాయించాలని కోరారు. అలాగే బీసీల కోసం ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీలపై జరుగుతున్న వివక్ష, అవమానాలు, హింసను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని, ఉద్యోగాల్లో ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విధానాన్ని పునఃసమీక్షించి, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించేలా రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నత న్యాయస్థానాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని, సామాజిక న్యాయం సాధనలో కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవాలని ఆకుల స్వామి వివేక్ పటేల్ కోరారు.



# అంగన్వాడి కేంద్రంలో పోషకాహార పంపిణీ

**హుస్నాబాద్ మే 08 ప్రజాతీర్పు**

హుస్నాబాద్ పట్టణంలోని ఆరవ అంగన్వాడి కేంద్రంలో 11వ వార్డు కౌన్సిలర్ పూదరి వరప్రసాద్ గౌడ్ చేతుల మీదుగా పోషకాహార పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించడమైనది. ఎండాకాలం అయినందున గర్భిణీలు, బాలింతలు, మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు నెల రోజులకు సంబంధించిన బియ్యం, పప్పు, నూనె, పాలు, గుడ్లు, టిహెచ్ఆర్ రూపకంగా ఇంటింటికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ బత్తుల స్వరూప, ఆశ వర్కర్ గడిపే రజిత, అంగన్వాడి టీచర్ సునీత, ఆయా లక్ష్మి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి నియోజకవర్గంలో రూ.200 కోట్ల ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు స్థల పరిశీలన

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) మే 08**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు సంబంధించి ప్రారంభదశ పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి లక్షణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. స్కూల్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలాన్ని సందర్శించి, లేఅవుట్, ప్రాథమిక సదుపాయాలు మరియు నిర్మాణ ప్రణాళికపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనులు ప్రారంభ దశలోనే నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, ప్రతి దశను పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి ధర్మపురి ప్రాంత విద్యార్థులకు ఉత్తమ విద్యా వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పూర్తయితే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి మరియు ఇతర సదుపాయాలు ఒకే ప్రాంగణంలో లభిస్తాయని ఎంపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ప్రాణహిత ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించిన మంత్రులు

## కార్మిక మరియు మైనింగ్ శాఖ డా. జి. వివేక్ వెంకటస్వామి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల )మే 08**

ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం తుమ్మిడిహెట్టి గ్రామం వద్ద నిర్మించబోయే ప్రాణహిత బ్యారేజ్ స్థలాన్ని రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు , గడ్డం వివేక్ వెంకటస్వామి కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు. మంత్రులు ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించి, బ్యారేజ్ ఎత్తు, కాల్వల సామర్థ్యం, ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై ఇరిగేషన్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తుమ్మిడిహెట్టి పుష్కర ఘాట్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. తదనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గారికి తెలంగాణ ప్రభుత్వం తరఫున ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాశారని తెలిపారు. వచ్చే వారం మహారాష్ట్ర ముఖ్యమంత్రితో సమావేశమై బ్యారేజ్ ఎత్తును ఖరారు చేస్తామని వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రాణహిత ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చడం ద్వారా తెలంగాణకు అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రాజెక్టు పనుల పురోగతి, నీటి వనరుల వినియోగం, స్థానిక ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అధికారులు మంత్రులకు సమగ్ర వివరాలు అందించారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ఎమ్మెల్సీ దండే విఠల్ , జిల్లా కలెక్టర్ హరిత , సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా , అదనపు కలెక్టర్ డేవిడ్ , ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి జన్మదిన వేడుకలు

## మంత్రి పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**చిగురుమామిడి మే 08 (ప్రజా తీర్పు )**

తెలంగాణా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోనీ అన్ని గ్రామాలలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిసిసి ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు రవీందర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేసి సామాజిక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ రక్తదాన శిబిరంలో కాంగ్రెస్ యువ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయుష్మాన్ బ్లడ్ బ్యాంకు వారు రక్తదాతల నుండి 35 యూనిట్ల రక్తాన్ని స్వచ్ఛందంగా సేకరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతూ, నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం, ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి భవిష్యత్తులో కూడా మరిన్ని సేవలు అందించేందుకు భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాధించాలని సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,



హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి , మాజీ జెడ్పిటిసి ఉ డీసీసీ ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, డిసిసి కార్యదర్శి సాంబారిబాబు, జిల్లా నాయకులు చిట్టిమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ, దాసరి ప్రవీణ్ , సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు మార్క రాజు, సర్పంచులు గూల్ల రజిత-రాజు, కొంకట మౌనిక, అలువల శంకర్, కాటం సంపత్ రెడ్డి, కూతురు రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, బోయిని వంశీ, బెజ్జంకి అంజయ్య, జిల్లెల్ల రమేష్, పూదరి వేణు, శిరవేణి సంపత్, పోటు మల్లా రెడ్డి, విష్ణమా ఛారి, దొబ్బల బాబు, గుజ్జుల రాజు, పిల్లి తిరుపతి, పెసరి శ్రీనివాస్, భగవాన్ ప్రసాద్, శ్రీమూర్తి రమేష్, కవ్వంపెల్లి సంజీవ్, గాదెపాక సునీల్ , మండల సీనియర్ నాయకులు పూల లచ్చిరెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, దోమ నరసింహ రెడ్డి, చొప్పదండి సాయి కుమార్, వివిధ గ్రామా శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్,ముద్రవేణి కుమార్, సులుగురి సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ , విష్ణమా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ రైల్వే వంతెనకు నిధుల మంజూరు

**సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) మే, 7:**



గురువారం మేడ్చల్ జిల్లా జిహెచ్ఎంసి ఉప్పల్ జూన్ ఘట్కేసర్ సర్కిల్, ఎం ఎం సి ఘట్కేసర్ పరిధిలో జిల్లా డీసీసీ అధ్యక్షులు, ఇంచార్జి తోటకూర వజ్రెస్ యాదవ్ ఆదేశాల మేరకు ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ ప్రీతం నగరి. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ శ్రీ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాట్లాడుతూ.. ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్ణయంలో జరుగుతున్న జ్యాప్యం అదేవిధంగా సంబంధిత కాంట్రాక్టర్ కు రావాల్సిన నిధుల కోసం డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ ని అదేవిధంగా ఇంచార్జి మినిస్టర్ శ్రీధర్ బాబుని కోరిన వెంటనే ఈ విషయం సీఎం దృష్టికి తీసుకువెళ్లి నిదులుమంజూరు చేయించినందుకు శ్రీధర్ బాబు, డీసీసీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్, మాజీ సుదీర్ రెడ్డి, ఈ కార్యక్రమనికి సహకరించిన ప్రతివక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలుపుతూ, గత 17 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న రైల్ వంతెన పనులు వల్ల ఘట్కేసర్ అదేవిధంగా చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అనేక ఇబంధులు ఎదురుకున్నారని, వారి ఓపికకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ... ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా మన ప్రియతమ నాయకులు డీసీసీ అధ్యక్షులు కూడా రావాల్సింది, కానీ అనివార్య కారణంతో రాలేకపోయారని తెలిపారు. అనంతరం వంతెన నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి యువత కి జేఏసీ నాయకులకు, వివిధ హోదాలో ఉన్న నాయకులకు, మహిళలలకు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్ , మాజీ సర్పంచ్ డక్కి రమేష్ , కీసర గుట్ట ఆలయ డైరెక్టర్ సగ్గు అనిత , అమర్ గారు, కొమురవెల్లి ఆలయ ధర్మకర్త మెరుగు నరేష్ గౌడ్ , మాజీ డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ , మేకల దాసు ,జేఏసీ నాయకులు ప్రమోద్ , యస్సిసెల్ అధ్యక్షులు శ్రీనివాస్ , మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫరూక్ , ఉపాధ్యక్షులు నాగరాజు , ప్రభాకర్ రెడ్డి , యూత్ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , ఉపాధ్యక్షులు రఫిక్ , మాజీ వార్డు సభ్యులు వెంకట్ నారాయణ , నర్సింగ్ రావు , సీనియర్ నాయకులు కాయుమ్ బబ, విజయ్ , బబబమడిపడిగే శంకర్ , రామకృష్ణ ,కడపొల్ల రాజు ,తోక రాజు , బాల్ రాజు , సత్తి రెడ్డి , సిరాజ్ , బాబు ,అశ్రఫ్, సల్మాన్ రాజ్ , ప్రవీణ్ , ఫాయుమ్ , సాయి యాదవ్ , మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జల్‌పల్లిలో జనగణన అవగాహన ర్యాలీ నిర్వహణ.

**జనగణన విధుల్లో నిర్లక్ష్యానికి 52 మందికి షోకాజ్ నోటీసులు**

**(వై యాదగిరి ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.08**

జల్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు నిర్వహించబడనున్న జనగణన కార్యక్రమానికి సంబంధించి సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఛార్జ్ ఆఫీసర్ మరియు డిప్యూటీ కమిషనర్ బి.వెంకట్ రామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ:- సూపర్వైజర్లు ప్రతిరోజూ తమ ఎన్యూమరేటర్లు క్షేత్రస్థాయిలో విధులు సమర్థవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించాలని సూచించారు. జనగణన విధుల నుండి ఎవరికి కూడా మినహాయింపు లేదని,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన 52 మందికి ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించారు. అనంతరం సూపర్వైజర్లు,కార్యాలయ సిబ్బందితో కలిసి జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఎన్యూమరేటర్లకు సహకరించి తమ వివరాలను సమర్పించి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వినయ్ కుమార్,కార్యాలయ సిబ్బంది మధుసూదన్ రెడ్డి,అభిరామ్, వినయ్,లోకేష్,నరేష్,మహేష్,సురేష్ మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# మహిళల పక్షపాతి ప్రభుత్వం తెలంగాణ: కెఎల్ఆర్

- రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు రుణం పెంపు
- వడ్డీ లేని రుణాలతో ఆడపడుచులకు ఆర్థికశక్తి

**(వై యాదగిరి, ప్రజాతీర్పు మహేశ్వరం రిపోర్టర్) మే.08**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయి. ఆడపడుచుల ఆర్థిక శక్తి పెంచేందుకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచినట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు రూ.10లక్షల వరకు ఇచ్చే వడ్డీ లేని రుణాలను తెలంగాణ ప్రభుత్వమే భరిస్తుందని ఆయన చెప్పారు. దాదాపు వడ్డీకే రూ.2500కోట్లను చెల్లించనుంది. 2026-27 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.27వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని కేఎల్ఆర్. స్పష్టం చేశారు. వడ్డీ వ్యాపారుల కోరల నుంచి రక్షించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. స్వయం సహాయ బృందాలు చిరు వ్యాపారంతో ఉన్నత స్థితికి రావాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. మొత్తం 4.37లక్షల స్వయం సహాయ బృందాల్లో దాదాపు 46 లక్షల 68 వేల మంది సభ్యులు ఉన్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చాక ఆడపడుచులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు గుర్తు చేశారు. మహాలక్ష్మీ, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, సోలార్ ప్లాంట్లు, గృహజ్యోతి, ఇందిరా మహిళా శక్తి, కల్యాణలక్ష్మీ అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.



# బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల ) మే 08**

బెల్లంపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నెన్నెల మండలానికి చెందిన 53 మంది లబ్ధిదారులకు రూ.53,06,148/- విలువ గల షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మరియు నెన్నెల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా కృషి చేస్తూ, నెన్నెల మండల అభివృద్ధే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఐజజ వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన హరీష్ గౌడ్, , నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గట్టు మల్లేష్ , ఎమ్మార్వో శ్రీనివాస్ , బ్లాక్ అధ్యక్షులు కొమ్ము రాజన్న , ఘనపూర్ సర్పంచ్ గన్నా సతీష్ , మైలారం గ్రామ సర్పంచ్ గురునాధం సుమలత ప్రేమ్ సాగర్ గౌడ్ , గుండ్ల సోమారం సర్పంచ్ సింగతి రాణి తిరుపతి , చిన్న వెంకటాపూర్ సర్పంచ్ జలంపల్లి భాస్కర్ , మైలారం నెన్నెల పార్టీ అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ , సీనియర్ నాయకులు గురునాధం మల్లా గౌడ్ , గడ్డం సాంబమూర్తి గౌడ్ , సిడం శంకర్, దేవరకొండ శ్రీనివాస్, ఓరం శంకర్, బింగి వంశీ, జంపం శ్రీనివాస్, మంచర్ల వెంకటేష్, గోగు సురేందర్, బండి సాయి కుమార్ గౌడ్, కొమ్ము చంద్రయ్య, సందానవేణి రమేష్ ఓ సాయి, గడ్డం సాయి కుమార్ గౌడ్, గురునాధం నాగరాజ్ గౌడ్, కిరణ్, సతీష్, మెండే తిరుపతి, దడంగి పవన్, సరళ్ల మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ,నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, కార్యకర్తలు, ప్రింట్ ఓ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గొల్లపల్లి భక్తన్జేనేయ ఆలయం లో నూతన శివ పంచాయతన నవగ్రహ ధ్వజ స్తంభ సంతాన నాగుల ప్రారంభోత్సవం

**(దండే భూమన్న ప్రజా తీర్పుమంచిర్యాల ) మే 08**

నెన్నెల్ మండలం గొల్లపల్లి భక్త ఆంజనేయ ఆలయం లో బుధవారం నుంచి ప్రారంభమై శుక్రవారం వరకు నూతన నవగ్రహ ధ్వజ స్తంభం శివ పంచాయతన మరియు సంతాన నాగులు వేద మూర్తులైన బ్రాహ్మణుల చే మహా హోమం నిర్వహిస్తు ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు ఆలయ అర్చకులు ముద్దు సునీల్ శర్మ వారి ఆధ్వర్యంలో ఆరుగురు వేద పండితుల మరియు గొల్లపల్లి గ్రామంలోనీ బక్తులు హోమ కార్యక్రమానికి మూడు రోజుల గా పూర్తి చేసుకుని చివరి రోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎనిమిది జంటలు మూడు రోజుల గా ఎగోలపు శంకర్ వారి సతీమణి, ఇందూరీ రమేష్ వారి సతీమణి , బుద్ధర్తి పోషం వారి సతీమణి, ఇందూరీ సురేష్ వారి సతీమణి, బుద్ధర్తి రమేష్ వారి సతీమణి, చింత విష్ణు వారి సతీమణి,అరిగేలా సునీల్ వారి సతీమణి, గురునాధం కిషన్ వారి సతీమణి, హోమ కార్యక్రమశీ లో కూర్చొని విజయ వంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ జడి లక్ష్మి ఉప సర్పంచ్ వేల్పుల మొగిలి వార్డు సభ్యులు మరియు మాజీ ఉప సర్పంచ్ జాడి నారాయణ గొల్లపల్లి గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వార్నీ.. ఏం మారలేదు గురూ..! మేం వయసుకు వచ్చాం హీరోయిన్ ఇప్పుడు ఎలా ఉందో తెలుసా.?

కొన్ని సినిమాలు ప్రేక్షకుల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోతుంటాయి. ముఖ్యంగా లవ్ స్టోరీ సినిమాలు ఎక్కువగా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంటాయి. ఇప్పటికే ఇండస్ట్రీలో ఎన్నో రకాల లవ్ స్టోరీ సినిమాలు వచ్చాయి. వాటిలో మేం వయసుకువచ్చాం సినిమా ఒకటి. 2012, జూన్ 23న విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. కొన్ని సినిమాలు ప్రేక్షకుల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోతుంటాయి. ముఖ్యంగా లవ్ స్టోరీ సినిమాలు ఎక్కువగా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంటాయి. ఇప్పటికే ఇండస్ట్రీలో ఎన్నో రకాల లవ్ స్టోరీ సినిమాలు వచ్చాయి. వాటిలో మేం వయసుకువచ్చాం సినిమా ఒకటి. 2012, జూన్ 23న విడుదలైన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాకు గోపాల్ రావు, కేదరి లక్ష్మణ్ కలిసి నిర్మించగా త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహించాడు. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందించాడు. ఈ సినిమాలో తనీష్, నితి టేలర్ ప్రధాన పాత్రలో నటించారు. ఈ సినిమా యూత్ ను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాలో తనీష్ తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. అందమైన ప్రేమకథగా తెరకెక్కిన ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించిన నితి టేలర్ తన క్యూట్ పర్ఫామెన్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. నితి టేలర్ తొలి సినిమాతోనే కుర్రాళ్ళ మనసు దోచేసింది. ఈ చిన్నది తన అందంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆతర్వాత బాలీవుడ్‌లో నటించింది ఈ చిన్నది. అయితే ఇప్పుడు ఈ అమ్మడు ఎలా ఉంది అని తెలుసుకోవడానికి నెటిజన్స్ సోషల్ మీడియాలో గాలిస్తున్నారు. మేం వయసుకు వచ్చాం సినిమాలో క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకున్న ఈ చిన్నది. ఇప్పుడు హాట్‌లుక్‌లోకి మారిపోయింది. సినిమాలకు దూరంగా ఉంటున్న ఈ చిన్నది తన క్రేజీ ఫొటోలతో అభిమానులను కవ్విస్తుంది. ఇప్పటికీ అదే అందంతో, అదే వయ్యారంతో కవ్విస్తుంది నితి టేలర్. ఈ ముద్దుగుమ్మ ఎందుకు సినిమాలకు గుడ్ బై చెప్పిందో తెలియదు కానీ. ఇండస్ట్రీలో ఉండుంటే ఇప్పుడు క్రేజీ హీరోయిన్ గా రాణించేది. ఈ అమ్మడి గ్లామరస్ ఫోటోలు చూసి నెటిజన్స్ షాక్ అవుతున్నారు. ఇక ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది. ఈ అమ్మడి క్రేజీ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ సందడి చేస్తున్నాయి.

కరీంనగర్ లోని గోదాం గడ్డ ప్రాంతానికి చెందిన వాడిని. గోదాం గడ్డ నుండి సప్తగిరి కాలనీ మీదుగా రాంనగర్ వరకు వెళ్లే 60 ఫీట్ల ప్రధాన రహదారి దాదాపు 100 సంవత్సరాలుగా ప్రజల ఉపయోగిస్తున్న ముఖ్యమైన మార్గం. అయితే గోదాం సమీపంలో నిర్మించిన 60 ఫీట్ల సిమెంట్ రోడ్డును కొందరు భూకబ్జాదారులు అక్రమంగా ఆక్రమించి,ధోబి ఘాట్ మరియు మడేలేశ్వర స్వామి గుడి ఎదురుగా బేస్మెంట్ నిర్మాణం చేపట్టారు. దీంతో రహదారి వెడల్పు 60 ఫీట్ల నుండి కేవలం 20 ఫీట్లకు తగ్గిపోయింది. ఈ అక్రమ నిర్మాణం జరిగి దాదాపు మూడు సంవత్సరాలు అవుతోంది. ఈ సమస్యపై నేను 24 - 05 - 2024 న కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించాను. అనేక సార్లు వారి కార్యాలయానికి వెళ్లి కలిసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అలాగే 15 - 09 - 2025 న గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారికి 'ప్రజావాణి' కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించాను.

**దరఖాస్తు నమోదు సంఖ్య : KAO50/E/2025/1012.**

ఆ దరఖాస్తును అదే రోజు నగరపాలక సంస్థ కమిషనర్ గారికి పంపించి పరిశీలించాలని ఆదేశించినప్పటికీ,ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం గోదాం గడ్డ 43 వ వార్డు ప్రజలు ఈ అక్రమ నిర్మాణం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి ఆక్రమణకు గురవడంతో రాకపోకలు కష్టంగా మారాయి. అందు వల్ల గోదాం గడ్డలోని 60 ఫీట్ల రహదారిపై నిర్మించిన అక్రమ బేస్మెంట్ ను వెంటనే తొలగించి,భూకబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని 43 వ వార్డు ప్రజలకు న్యాయం చేయవలసిందిగా మనవి. అదే విధంగా 08 - 04 - 2026 న గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారికి రిజిస్టర్ పోస్టు ద్వారా దరఖాస్తు పంపించినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన అందలేదు. కాబట్టి సంబంధిత అధికారులు దయచేసి నా వినతిని పరిగణనలోకి తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఈ పత్రిక ద్వారా వినమ్రంగా కోరుతున్నాను.

**ధన్యవాదాలతో**

**భవదీయుడు**

**సందినేని నరేందర్**

**ఇం నెం 7 - 4 - 188, కాశ్మీర్ గడ్డ,కరీంనగర్,**

**సెల్ నెం.8106676007. తేది 07- 05 - 2026.**

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020